1390. M. 2590 February 1931.



# విషయసూచిక


| | పుట |
| --- | --- |
| ఏ యెండకాగొడుగా ?—(సంపాదకీయము) ... ... ... | 321 |
| మిర్చి-మసాలా—(ప్రపంచవీక్షణ) ... ... ... ... | 322 |
| జరూసెలమ్ ఓమర్ మసీదు—(చిత్రము) ... ... ... ... | 324 |
| వాలకేతుడు—(హాస్యజీవితము) ... ... ... ... | 325 |
| దేశదిమ్మరి—(అగ్నిహోత్రుడు) ... ... ... ... | 329 |
| అల్యూమినముపాత్రలు (గృహదీపిక) ... ... ... | 330 |
| కనులగప్పినమోహము—(కథ) ... ... ... ... | 331 |
| వృద్ధులనుసరింపవలసిన విధులు—(ఆరోగ్యవ్యాసము) ... ... | 335 |
| అరటి—(వైద్యవ్యాసము) ... ... ... ... ... | 336 |
| సహనశక్తి—(శ్యామల లేఖలు) ... ... ... ... | 337 |
| మాయలసరళ—(నవలా భాగము) ... ... ... ... | 339 |
| మహారాజ ఇంద్రవర్మ తామ్రఫలకము—(పరిశోధన) ... ... | 346 |
| జీవితాదర్శములు—(నీతివ్యాసము) ... ... ... ... | 348 |
| ఆనాతి—(పద్యము) ... ... ... ... ... | 251 |
| ప్రహ్లాదనాటక సందర్శనము—(వేదాంతము) ... ... ... | 352 |
| జౌనై—(కవయిత్రి జీవితము) ... ... ... ... | 353 |
| సినిమాసమాచార్—(సినిమా విషయములు) ... ... ... | 355 |
| వేణుగానస్మరణ—(పద్యములు) ... ... ... ... | 357 |
| నవ్వుపువ్వులు—(సచిత్ర హాస్యము) ... ... ... ... | 359 |
| సమాశ్వాసము—(పద్యములు) ... ... ... ... | 360 |


చందాదారులకు:—ఉత్తరములు వ్రాయు చందాదారులు పత్రిక రేపరుమీదనుండు తమ నంబరును వ్రాయవలయును.

మానేజరు.


పొడసంహారి.



ఇది శరీరమునయిరుకైన ప్రదేశములగు చంక, గజ్జలు, నడుము, వస్త్రముకట్టెడు నడుముచుట్టును పొత్తికడుపు మొదలగు చోటలలో కొంచె కొంచెముగలిగి దినదినము అధికముగాఅల్లి వ్యాపించి యెడతెగని మిక్కుటమగు తీటనుకలిగించి నిద్రభంగముచేసి ఇట్లనేక కష్టములను కలుగచేయు సాధారణ మేహపొడ, మేహకారికపొడ తీటకురుపులు, మొదలగు యితరచర్మరోగములను ఖండించి మనస్సును రమింపచేయతగినదియును 3 దినములలో పై చెప్పినవ్యాధులను నివృత్తి చేయదగినది. ఒక అప్పున్సు 0-4-0

పండ్లపొడి.



ఈ చూర్ణములో కొంత యెత్తుకొని ఉదయములో పండ్లశుద్ధి చేయుచు వచ్చిన దిగువ చెప్పిన వ్యాధులను స్వస్థపరచును. నోటి దుర్వాసనను గొట్టి, పండ్లనుండి నెత్తురువచ్చుట, చీమువచ్చుట మొదలగు వాటిని నిలిపి యిగురువాచుటను స్వస్థపరచి పండ్లు జిలజిలమనుట మొదలగు సుఖజన్నివలనగలుగు సకలవిధ దంతరోగములు యావత్తున్ను ఆశ్చర్యముగ ఖండించి పండ్లకు బహుబలమునుగలుగ జేయును. ఒకటి పంపుటకు వీలుపడదు. 1 డబ్బి 0-2-0.

12 డబ్బిలు 1-4-0 6 డబ్బిలు 0-10-0

ధనలక్ష్మీ కంపెని, నెం. 6 వెంకటేశ మొదలివీధి, సౌకార్ పేట్, మద్రాసు.

శ్రీ

# ఆనందబోధిని.

సర్వవిషయముల చర్చజేయు మాసపత్రిక.

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగుఁ ।
గని కల్ల నిజము దెలిసిన మనుజుఁడెపో నీతిపరుఁడు ॥

సంపుటము ౧ } ౧౯౩౧-వ సం॥ ఫిబ్రవరి ౧-వ తేది, మదరాసు. { సంచిక ౯


## ఏ యెండకా గొడుగా?

శ్రీ శ్రీనివాసశాస్త్రిగారు తమ ఉపన్యాసధోరణివలన ఖ్యాతినార్జించుచు యేదియో యొక యుద్యోగమును, సభ్యత్వమును సంపాదించి ఖండాంతరముల సంచరించుచుండుట వారి జీవితాశయమైపోయినది. అట్టి సంచారసమయములందు సాధారణముగ తమ మితవాద రాజకీయములకు ప్రచారమొసంగుటతో నూరకొనక భారతదేశమందలి యితర రాజకీయ పక్షములయొక్క త్యాగమును ప్రచారమును తక్కెడలోనుంచి 'పిచ్చరాళ్ల'తో తూచి యిదితక్కువ, ఆదిమట్టము అనుచు దుకాణమును తెరచి తమ మితవాద రాజకీయములకు అన్యాయమార్గముల ననుసరించి అమ్మకము కలిగించ తలపడియుండుట కేవలము నింద్యము. ముప్పదివేలమంది భారతీయులు జయిళ్లయందవస్థలుపడుచున్న సమయమున ''కొలదిమంది బందీయగుటతో స్వరాజ్యమును సంపాదింప ప్రయత్నించుచున్నారు'' అని ఉపన్యసించుటబట్టి శ్రీ శాస్త్రిగారి విదేశసంచారము భారతీయుల కేవిధమున సహాయపడుచున్నదో పాఠక మహాశయులే యూహించుకొనవచ్చును. త్యాగమనునది యెట్టిదో యెరుంగక, ప్రేమయనునది విచిత్రవస్తువైయున్న యవసరమున తాము నమ్మిన మార్గమున త్యాగమొనరించువారిని గురించి కొంచముచేసి మాటలాడుట హాస్యాస్పదము. భారతదేశమందలి రాజకీయవాదులు పడుచున్న బాధలను గాంచిన విదేశీయులే జోటజోట కన్నీటిని గురియించియుండ శ్రీ శాస్త్రిగారు ఈవిధమున తేలికగ మాటలాడుట యే యెండకా గొడుగుపట్టుటవలె నున్నది. గాని సక్రమ సత్యప్రకటనమువలె లేదు.

# మిర్చి-మసాలా

(ప్రపంచవీక్షణ.)


**వీరారాధన**— వీరులనారాధించు దేశము లెల్లవేళలను అభివృద్ధికి రాగలిగినవి. అట్టి వీరారాధన సరిగ యీనాటికి భారతీయు లర్థముచేసికొనియుండు టానంద దాయకము. దాదాభాయినౌరోజీ, శ్రద్ధానందసన్యాసి, లజపతిరాయి, రామ కృష్ణపరమహంస మున్నగు మహనీయులను భారతీయులు నేడారాధించుచు న్నారు. వీరందరును ఆయాశాఖలందలి వీరులనుటలో సందియము లేదు. శ్రద్ధా నందసన్యాసి సామాజిక విషయములయందు ధైర్యమునువహించి విప్లవమును సాగించి కొంతవరకు విజయమునందెను. అట్లే వివేకానందస్వామిగూడ చీలి యున్న హిందూమతము నొక్కటిగ చేయుతలంపుతో సంస్కారవిప్లవమును సాగించెను. అట్టిమహనీయుని వార్షికోత్సవమును భారతీయులు గతమాసము 25వ తేది మొదలుకొని విజయవంతముగ సాగించియుండిరి. శ్రీ వివేకానందస్వామి, దేశభక్తి, సర్వమానవసమత్వము, సామాజిక రాజకీయ వ్యవహారములకుగల సంబంధము మున్నగు విషయములను విపులముగ ప్రజలకు బోధించియుండెను. ఆమహనీయుడు దేశము బలవంతమై ఫలవంతమై, పరిశ్రమ శోభితమై యుండ వలయునని పాటుపడియుండినందులకు తగినటులుగ బొంబాయినగరవాసులు కళాప్రదర్శనములు, వస్తుప్రదర్శనములు మున్నగువాటిని యేర్పాటుచేసియుం డుట మాకానందమును కలిగించుచున్నది. ఇట్టి యుపయుక్తవేదాంతిని ప్రతి భార తీయుడును ఆరాధించవలసియున్నది.

**వితంతూద్వాహశాసనము**—శారదాబాలికా వివాహశాసనమునకు వ్యతిరేక ప్రచా రమొనరించిన "సనాతన ధర్మమూర్తుల"కు మరలపనిబడినది. కొలదిమాసముల విశ్రాంతిగల వీరు మరల ద్విగుణీకృతోద్వేగముతో పాటుపడుచున్నారు. ఈ మారు హైద్రాబాదు శాసనసభయందు శ్రీపండిత కేశవరావుగారిచే ప్రవేశపెట్ట బడినవితంతూద్వాహ శాసనము వివాదవస్తువుగా గైకొనబడినది. సనాతన ధర్మ సంఘమువారి పత్రికలు మారుమ్రోగుచున్నవి. వితంతూద్వాహములను ప్రోత్స హించువారు "రిఫార్మర్లమని చెప్పుకొను వర్ణసంకరులని" నీచముగ వ్రాయు నీపత్రి

కలయొక్కయు ప్రచారకులయొక్కయు గౌరవవర్తన మెంతవరకుగలదో గ్రహింపనగును. మదరాసు, బెజవాడ మున్నగుప్రాంతములనుండి కొందరు సనాతన ధార్మికులు, హైద్రాబాదు సంస్థానమున కేగి ప్రచార మొనరింప తలపడియున్నట్లు తెలియుచున్నది. వీరి ప్రయత్నములు మాకాశ్చర్య మొనగూర్చుచున్నవి. ఇదివరలో శారదా వివాహశాసనముపట్ల, దేశాభిప్రాయ మెటులున్నదో గ్రహించియు మరల ప్రజానుకూలమగు శాసనముపైనకూడ దండయాత్ర సాగింపదలచుట నవ్వు పుట్టించుచున్నది. సత్యము నంగీకరించి దానికి ప్రచార మొసంగుట యన—వెలిబలుకుటయన కూడనిపనిగ వీరు తలంచుచున్నటులు తెలియుచున్నది. బాలవితంతువులస్థితి దుర్భరమని యంగీకరించుచు వారినోదార్చుమార్గములకై ప్రయత్నింపకుండుటలో నెట్టిన్యాయముగలదో మాకు బోధయగుట లేదు. ప్రజలీ వ్యతిరేకప్రచారమునకు యీదినములలో మోసపోకుందురుగాక.

స్వర్గీయ మౌలానా మహమ్మదాలీ—సహాయనిరాకరణోద్యమ సమయమున గాంధీమహాత్ముని కుడిభుజమై, ఖిలాఫత్ ఉద్యమ సంస్థాపనాచార్యుడై, కారణాంతములచేత కేవలము కులతత్వవాదియై ఆసమయమునకూడ ఉత్తమదేశభక్తుడై సుబోధగావించిన మౌలానామహమ్మదాలీగారు లండనునగరమున స్వర్గస్థులైయుండెనని వినినప్రతిభారతీయుడును చింతగుందును. కాంగ్రెస్ మహాసభ కాకినడలో సమావేశమైనప్పుడు చీలియుండిన హిందు మహమ్మదీయులకు సఖ్యత సమకూర్పవలయునని మహమ్మదాలీగారు ప్రయత్నించియుండిరి. అట్టిమహనీయుడును యిటీవల కేవలము కులతత్వవాదియగుట శోచనీయము. అటులు వేరు సిద్ధాంతముల నంగీకరించినను ఆయనలోగల సంయుక్తపవిత్రదేశభక్తి కడపట విజయమందినది. హిందూ మహమ్మదీయులకు సఖ్యత అవసరమని తెలుపుచు యిందులకు వలయునొకసూత్రమును వెలిబుచ్చి, జిన్నాగారి స్వార్థముతోకూడుకొనిన 14 విషయములను నిరశించియుండిరి. హిందూ మహమ్మదీయ సఖ్యతకై తనప్రాణముల నర్పించియుండిన మహమ్మదాలీగారి యాశయములను త్వరలో కార్యరూపమునకు గొనివచ్చుటమూలమున భారతీయులాయనఆత్మకు శాంతిని గొనివచ్చెదరుగాక!

## జరూసెలమ్‌నందలి ఓమర్ మసీదు




స్వర్గీయ మౌలానా మహమ్మదాలీగారి స్థూలశరీరము యీ మహమ్మదీయ పవిత్రస్థలమున సమాధి గావింపబడును.

# వాలకేతుడు

(శ్రీ స్వయంసహాయవాది.)

చిన్నతనమునుండియు నీతడు (వాలకేతుడు) ప్రతికూలాభిప్రాయముతోడనే పెరిగియుండెను. లేతప్రాయమునుండియు నీతనికి సంభవించిన మిత్రవర్గమువలన నీతని బుద్ధిసదాచారమునుండియు సానుతాపమునుండియు సద్విద్యనుండియు మరల్ప బడిపోయెను. యుక్తప్రాయము వచ్చినవెనుక నీతనిచిత్తవృత్తము మరింత దిగ్భ్రమణ మొనర్పసాగెను. జీవితమునందు నిలుకడలేకుండుటయు తనయొక్క మేలును తప్ప యితరుల శ్రేయస్సునుగూర్చి యీతనికెన్నడును చింతయేయుండకుండెను. అదియేమి బహ్మాతంత్రమోగాని సర్వత్ర సద్విషయములని దోచినవెల్ల యీతని దివ్యచక్షుద్వయమునకు దుర్విషయములుగా తోచుచుండెను. జన్మదారభ్య యీతడొక్క సంస్థాపనమునకయిన నొక్క కాసివ్వకపోయినను తనమాటయె చెల్లవలయుననియు తనమాటయె సాగవలయుననియు మిక్కిలి గట్టిపట్టుపట్టియుండువాడు. యెన్నడు నుపకారమనిననేమియో యెరుంగకుండుటచేత నీతనియెడనే సాంఘికునకు గాని ప్రేమయె లేకుండెను. ఆకారణమున నీతడు మరింతయచ్చువేసిన యాలబోతువలె దిరుగజొచ్చెను. ఇట్లీతడు చాలాకాల మదియె వృత్తిగ వారియిండ్ల దిరుగుచుండుటచేత నెట్లెట్లో కొంత మాటకారితనమును యేరు నెఱుంగని, కొన్ని యభూత విషయములయందు కొంతకుంగొంతజ్ఞానమును సంపాదించి ఒకమారు వీరి పక్షమును మరియొకమారు వారిపక్షమును గబ్బిలమువలె వహించుచు ప్రవర్తించుచుండెను. ఒకనాడు ఇద్దరు బ్రాహ్మణులు పండిత విమర్శకుందలపడి వాదోపవాదముల జరుపుచుండగా నీత డచటకుబోయి "అదేమిటండీ, యట్లు మహాభారతములో నాదిపర్వమనుచున్నారు. మీవాదము గ్రంథనిర్ణయములోనె తప్పుగానున్నదే మహాభారములో ఆదిపర్వతముండినగదా త్రాసు సరిగ తూగును." అని యయాచితముగ పరిష్కరింప మొదలిడునప్పటికాయిరువురు పండితులును పక్కునవ్వి "ఆహా! మహాపండితుడవయ్యా నీవు, ఈ ధర్మరహస్యము నీకెట్లు తెలియవచ్చె" ననుచు

''తమ నామధేయమే''మని ప్రశ్నింప వాలకేతు డందురన, వారిరువురును ''సరి సరి తమకట్టి నిర్గంధాభిధయుండ చెల్లునా ఇకనుండి మేము తమ్ము పండితవాల లేక పండితవాలకేతులుంగారని బిలుచుచుందు''మని పోయిరి. వాలకేతుడు తనకీ పండిత బిరుదము లభించిన నాటినుండియు తనకితాబును ప్రమోయించుటకు తలక్రిందు బడుచుండెను. కృతపాండిత్యము లేకయున్నను శ్రుతపాండిత్యమువలన యబ్బిన యే రెండుముక్కలనో చిలుకపిట్టవలె కూయుచు యజ్ఞానులవద్ద కల్పనలు కొన్నిటిని దంభములం గొన్నిటి ననుసంధింపజేసి యే యవనులంగూర్చియో గాధలం జెప్పుచు తనకుతానె యుబ్బిపోవుచుండెను.

అదియ యదననియెంచి వాలకేతుడు తన స్వార్థోద్యోగమున కుపకమించుచుండెను. వారమునకొక సమాహారమనియు, పక్షమునకొక సమావేశమనియు రాజ్యమందలి శిల్పులనెల్ల నాహ్వానించుచుండెను. హస్తకర్మలు జేయుటకు లేక రాజ్యగ్రామాది మాన్యవ్యక్తులై జీవన దౌర్భాగ్యమున గూలియున్న సమయమున సాంఘికులకది ప్రప్రధమమున నాశోదయకరముగ దోచినను రానురానదియొక వ్యసనముక్రింద పరిణమించ మొదలిడియెను. విపకృతులయి యుండుటచే నెట్లేని వాలకేతుడు జేయు సభలమూలముననైన విపన్నివారణమగునని సాంఘికులు దలంచి వందలువందలు బోవుచుండిరి. కాని ప్రతిసభాంతమందునవారు నిరుత్సాహులయి మరలివచ్చుట తప్పకుండె. ఆసభలలో సాంఘికుల ప్రస్థుతావస్థల విలోకించుట లేదు. వారి సాంఘికవిషయముల నచటవాకొనుట కేరికింగాని వశముకాదు. వారిష్కృత్తుల గూర్చి చర్చలు జరుపుటయందు, ద్రోహమగుచుండెను. వారివిద్యార్జనగూర్చిన ప్రసంగము లచట నెత్తికొనబడనేబడుట సున్న కాని యాసభలయందెల్ల పాడబడున దొక్కటేరొకటిపాట, వాలకేతుడు తనఘోషతో నాసభలయందు నింపుటతప్ప వేఱొండువిషయ మాతని కిష్టములేకుండెను. వాలకేతు డొక్కొక్కపు డొక్కొక వేషమున నట్టి సభావేదికలయందు దృశ్యమగుచుండెను. బృహదోర్ధ్వశరీరమును కృశాభాగమును గలిగి యొక్కొక్కపుడు స్వల్పవస్త్రాచ్ఛాదితుడుగను, మరియొక్కొక్కపుడు దుకూలమును వల్లెవాటువేసికొని చేత నొకదండమును ధరించినవాడుగను వాలకేతుడు నటకునివలె వేదికపయి నిలువంబడి యిట్లు తనజల్పాక ప్రావీణ్యతను ప్రదర్శించుచుండెడివాడు. ప్రకృతము మీరందరెట్లున్నారో

యోచించుకొనుడు మీరందరును గలసి తగినవానినొకని ప్రధానశిల్పామాత్యునిగా నెన్నికొనిన నేగాని మీ జీవనములు తిన్నబడనేరవు. సామాన్యమైన ప్రజలుమీరు, విశేషాంశములు మీకు తెలియవు. మాటలకు స్వయం సహాయము చక్కగ గాన్పించుగాని కార్యాచరణ మసాధ్యము, మనలో మన మెంతకాలము విద్యానిధుల బ్రోగుజేయగలము. మనలోమన మెంత కాలము విద్యాసంఘముల నిర్వహించగలము. సకలమునకును రాజాదరణముండిన నేగాని నెర వేరుట దుస్తరము. దేవుడే రాజునకు లోకువ మైయుండ మనమేపాటివారము? ఇట్టిమాటలను ప్రజలు దిగ్భ్రమతో వినుచుండిరి. నదీప్రవాహమున గొట్టుకొనిబోవుచున్న వ్యక్తికి తృణములభించినను ప్రాణసంరక్షణము జరుగునని భ్రమించునట్లు సంఘమునకు దైనందినాధః పతనము భయంకర భవిష్యత్తునందు రూపించుచుండుటచే సాంఘికులెద్దాని నయిన సీరక్షణోపాయమని విశ్వసించుటొకవింత కానేరదు. పనులవలన తమకేమియు లభింపకపోయినను పలుకులవలననైన ఫలము లభించుననుకొని పాపము సాంఘికులు సభలకుంబోవుచునేయుండిరి. క్రమక్రమముగ నానభలు దినదినము జరుపబడుచుండెను. రాజ్యమందలి పెద్దపెద్ద పట్టణములందట్టి సమావేశములు జరిగినచో నచటివారలు సహాయమొనర్చరనియో లేక మరియేకారణముననోగాని దేశముయొక్క మారుమూలలయందును కుగ్రామములందును ప్రాపంచిక శిల్పపరిషత్తులను పేర నవితరుచు జరుపబడుచుండెను. వాలకేతుడు లేనిసభ లేసున్న, సాధారణముగ నట్టిసభలకు తానే మూర్ధాభిషిక్తు డగుచుండెడివాడు. వాలకేతుడు సభాభిషిక్తగానుండునప్పుడు తనగూర్చిన తీర్మానమువచ్చినచో తనయుద్యోగమును తాత్కాలికముగ తనశిష్యులలో నొకరికొసంగి తాను సభయందుండి వెడలచుండెడివాడు, ఇట్లు తనకార్యముల కెవరు సహాయపడుచుండెడివారో అట్టివారికెల్ల రాజమాన్య, రాజశిల్ప, కుపామద మున్నగు బిరుదముల నొసంగవలయునను తీర్మానముల నాతడు నభలయందు ప్రవేశపెట్టుచుండెను. ఏసభయందైనను తనమాట కెదురువచ్చినవారు కొరగాకుండిరి.

నిజముపల్కినచో వాలకేతుడు బూతులదిట్టునేమోయని ఆత్మాభిమానులు భయపడుచుండిరి. ఏద్దానినైన తరుణోపాయము సమకూడునేమోయని సాంఘికులు తలంచుచుండిరి. సాధారణముగ విలక్షితులయిన సాంఘికులెవ్వరు నానభ

లెందునకు జేయబడుచుండెనో వానివలన తత్కాలావస్థ యెట్లుతొలంగునో వాలకేతుడు శిల్పామాత్యుడయిన తమకెట్టి లాభముగలుగులో నానికంటె నుపయుక్తు లుండిరో లేదో యిందుకై వ్యయమగుచున్న ద్రవ్యమంతకంటె నుపయోగకరముగ వెచించవచ్చునో లేదో యను విషయములనే తర్కింపసైరి. వాలకేతుని యుపన్యాసములు రజనీకాంత ప్రోక్తమై, తనచే తూచాదిగవర్ణింపబడినవగుట బెణుకులేక వచింపబడుచుండెను. వానియొక్క తలయుందోకయు ప్రేక్షకులకు గ్రాహ్యాతీతములయినను కించిజ్ఞులు వాగ్ధార కఱ్ఱ మొందుచుండెడివారు.

—"సాకుంతరాతికోట"

---

బ్రిటనుదేశము నౌకాదళమునకని ప్రతి వత్సరము 55,000,000 ల పౌనులను వెచ్చించుచున్నది. అమెరికాదేశము యిందులకై 72,000,000 ల పౌనులను వెచ్చించుచున్నది.

***

అమెరికాదేశములో యిరువదిమందికి వత్సరమునకు పది లక్షల పౌనుల ఆదాయముకలదు.

ఇంగ్లాండుదేశములోని వెస్టర్ విశ్వవిద్యాలయావరణయందు విద్యార్థులుతప్ప విద్యార్థినులు సిగరెట్లను కాల్చకూడదను నియమముండెను. స్త్రీలుకూడ సిగరెట్లను విద్యాలయావరణములో యికమీద కాల్చవచ్చునని యిటీవలనే తీర్మానింపబడినది.

---

ఆనందబోధిని ఆంధ్రగృహములందలి బాలురుమొదలుకొని వృద్ధులవరకును చదివి ఆనందించుటకు తగిన హంశములతో చిత్రములతో ప్రతి ఆంగ్లమాసారంభమునను వెలువడుచున్నది. ఆ యా గృహములందలి ప్రతివారును విరామ సమయములయందీ యుత్తమ పత్రికను చదువుచు సంతసించుచున్నారు. సూక్ష్మ మార్గముల ననుసరించి సుబోధలనుగావించు యీ ఆనందబోధిని మీయొక్కయు మీ మిత్రులయొక్కయు సహాయమును గోరుచున్నది. పత్రికాభివృద్ధి ఉదారులగు మీమీద నాధారపడియున్నది. వెంటనే చందాదారులై విద్యుక్తధర్మమును నిర్వహింపుడు.

# దేశదిమ్మరి

క్రిందటి నెలలో బొంబాయిలో అనేకమారులు కాంగ్రెస్ వాదులమీద బొంబాయిలో లాటీలు ప్రయోగింపబడ్డాయి. ఆ సమయాన్ని తాను చూచిన జాలి దృశ్యాలగురించిన్నీ హాస్యవిషయాల గురించిన్నీ బొంబాయిలోవున్న మిత్రుడు నాకు వ్రాసినాడు. వాటిలో ముఖ్యమైనవి మీయెదట పెడతా. ఒక కళాశాలయెదటనున్న రోడ్డుమీద ఖద్దరు వస్త్రధారియైన యువకుడొకడు నిలబడ్డాడు. ఒక పోలీసు ఉన్నతాధికారి,—ఆంగ్లేయుడే లెండి—వచ్చి 'నీవు యిక్కడ నిలబడరాదు' అన్నాడట. ఆ యువకుడు కారణంలేనిదే నీవు యిలాగు పొమ్మనడం అన్యాయమని అంటే, ప్రక్కనున్న లాటీతో యిష్టమొచ్చినట్టుగా కొట్టడము మొదలెట్టాడట. దారిని వెళ్తూవున్న ఒక పాశ్చాత్యవనిత యీ దృశ్యాన్నిచూచి జాలిజెంది పరుగెత్తికొనివచ్చి ఆ యువకుడికీ పోలీసు అధికారికీమధ్యగా నిలబడి ''నీవు యిలాగు యీ యననుకొట్టడం కేవలము అన్యాయం'' అని అందట.

పోలీసు భటుడు నవ్వి ''నీవు దొరసానివి! నీపేరేమి?'' అని అడిగాడాపోలీసోద్యోగి. ''నాపేరేమయితేనేమి! నేను హిందూదేశాన్ని ప్రేమిస్తున్నాను. నీవు యీ విధంగా హిందువులను హింసించకూడదు'' అందామె. ఉద్యోగి యింకా నవ్వుమానలేదు. అతడుకూడా ''నేనూ ఇండియాను ప్రేమిస్తున్నాను'' అన్నాడట.

పైనచెప్పిన యిద్దరూ ఇండియాను ప్రేమిస్తూవున్నమాట నిజమే, కాని అలాగు ప్రేమించడంలో వారివారికి వేరే వేరే ఉద్దేశాలున్నాయి. జాలిగల ఆ దొరసాని అన్యాయం పనికిరాదని, భారతీయులు కష్టములపాలవుతున్నారని తలచి హిందూదేశాన్ని ప్రేమిస్తున్నది. ఆ తెల్ల పోలీసోద్యోగి తన జీతపురాళ్లకోసం హిందూదేశాన్ని ప్రేమిస్తూవున్నాడు. యింతే ఆ యిద్దరికీ తేడా!

ముందురాబోయే జనాభా లెక్కల సందర్భాన్ని విశ్వకర్మజులను విశ్వబ్రాహ్మణులని లెక్కల వ్రాసేవాళ్లు వ్రాయవలసిందిగా తగినయేర్పాటులు చేయించమని సెన్సస్ కమీషనరుగారిని దర్శించి గానాల రామమూర్తిగారు కోరినట్టుగాను యీ విషయమై కమీషనరుగారు యెటువంటి ప్రత్యుత్తరమును యింతవరకూ యివ్వలేదనీ'' పంచానన పత్రిక సంపాదకీయములలో వ్రాయబడివుంది. గానాల రామమూర్తిగారు కమీషనరుగారిని చూడడము ఆ చూచి తాముకోరిన విషయమిది అని ఫ్రీప్రెస్ వార్త బ్రాడ్ కాస్టు చేయించడము జరిగింది. ఆ ఫ్రీప్రెస్ వార్తలో రామమూర్తిగారు సూచించినట్టుగానేవుంది గాని పర్యవసానం యేమిటో మాత్రం లేదు. రామమూర్తిగారి అర్జీ విన్నపానికి కమీషనరుగారు సదుత్తరం యివ్వలేదనీ, విశ్వబ్రాహ్మణులని ఆసంఘంవాళ్ళే చెప్పకొనలేనప్పుడు సెన్సస్ వ్రాసుకొనేవాళ్లు ఆబాధ్యతవహించలేరనీ, యిప్పుడావిషయమై ప్రభుత్వం యేమిన్నీ చెయ్యలేదనీ ఖండితంగా చెప్పినట్టుగా యిక్కడకొందరు అనుకొంటున్నారు. నిజం ఆ శ్రీరామచంద్రమూర్తికే తెలియాలికాని మానవమాత్రునికి యెంతమాత్రమున్ను తెలియదు.

* * *

సనాతన ధార్మికులు మళ్ళీ కత్తులునూరుతున్నారు. ఈమారు వితంతూద్వాహశాసనముమీద. రంగస్థలం హైద్రాబాదు. ఈ దండులో ముప్పాతిక మూఢవంతులు యిప్పటికప్పుడే ఆ మహమ్మదీయరాజ్యంలోనికి వెళ్ళింది. ఏదో కొంతకాలం యిలాగ గడిచిపోతుంది, అంతేచాలు యింతలోనే మళ్లీ యీ ప్రక్కనే యేదన్నా కొత్తబిల్లురాదా, మనకు పనిగలుగదా అనుకొంటూవున్నారు కామోసు!

—అగ్నిహోత్రుడు.

# గృహదీపిక

## అల్యూమినము పాత్రలు

అల్యూమినియము గిన్నెలందు పదార్థములను వండి తినుటవల్ల అనేక చెడుగులుకలవని "హెల్త్" ప్రకటింపబడిన యీ క్రింది వివరముల గమనార్హములు.

1. ఉర్లగడ్డలను గత రాత్రియే తోలుతీసి అల్యూమినము గిన్నెలోనుంచి ఉదయమున చూచినచో నవి పసుపురంగుగా నుండును. మరునాడు వాటిని వుడికించినచో ముడుచుకొని పోయినట్లుండును. ఆ దుంపలను కోసినచో లోపల నల్లటిమరకలు కనబడును.

2. రొట్టెకొరకుగాని అప్పము కొరకుగాని నీటితో పిసికినపిండిని అల్యూమినం పాత్రలో కలిపినచో దానికి ధూళిరంగు కలుగును. అల్యూమినం గిన్నెలో టొమాటోలు, యాపిలుపులును, ద్రాక్ష, చెర్రీసు, మున్నగువాటిని వుడికించినచో అవి వుడుకుపట్టుసరికే 5 నిముషములలోనే ఆగిన్నె మిక్కిలి శుభ్రముగా నగును.

3. మామూలు బావినీటిని అల్యూమినం పాత్రలో రెండు గంటలసేపుంచినచో గిన్నెలోపల నల్లని డాగుకలుగును. ఆ నీటికి పాలరంగువచ్చును.

4. అల్యూమినం గిన్నెలో లిమనేడును వేసినచో దాని నెంత కొంచముసేపు దానిలో నుండనిచ్చినను గూడ దానిరుచి చెడిపోకమానదు. అల్యూమినంగిన్నెలో కాఫీని నిలువయుంచినచో దానికిలోహపురుచి కలుగును.

5. అల్యూమినం పిడిని చేతబట్టుకొని కోరును నడిపించినచో వ్రేళ్ళు నల్లగానగును. చేతులకు గ్లోవ్సు తొడగినచో అనిగూడ నల్లగానగును.

6. కోడిగ్రుడ్ల సొనను అల్యూమినం గిన్నెలో 10 నిమిషములు కలుపుచున్నచో దానికి పసరు రంగువచ్చును.

7. చిక్కుడుగింజలు మున్నగు మాంసకృత్తులు గల పదార్థములు తప్ప తక్కిన వేవియును అల్యూమినం గిన్నెల కంటుకొనవు. దోసెలు (పాన్కేక్సు) పిండిబిళ్ళలును (వాఫెల్సు), గూడ నంటుకొనవు గాన వెన్నయును నూనెయునుగూడ అవసరమేయగును. ఇనుపపాత్రమీద ఆలం, బేకింగు పౌడరును చల్లినచో దానికి కలిపిన పిండి అంటుకొనదు.

8. వెండి వస్తువులు నల్లబడినచో వాటిని అల్యూమినంపాత్రలో వేయవలెను దానిలో సగమువరకు నీళ్ళుపోయవలెను. దానిలో కొద్దిగా సోడాబైకార్బనేటు చేర్చి బాగుగా మరిగించవలెను. అటుల చేసిన కొన్ని నిముషములలోనే వెండి వస్తువులు మరల తెల్లగానగును.

9. హైల్డుబీరును అల్యూమినం గిన్నెలో వేసినచో బుడగలన్నియును పోవును.

10. అల్యూమినంగిన్నెలో నీళ్ళుపోసి ఒక అర

గంటసేపు మరిగించి పిమ్మట ఒక గాజుబుడ్డిలో పోసినచో దానిమీద నొక తెట్టె తేలును. ఉడికించిన పిమ్మట గ్లాసుయ అడుగున మడ్డి (ప్రెసిపిటేషను) కలుగును.

11. అల్యూమినంగిన్నెలో ఉప్పువేసిన మాంసమును (సాల్టెడ్ బేకను) వేసినచో కొంత సేపగునరికి అల్యూమినం క్లోరైడు కలుగును.

12. అల్యూమినంగిన్నెలో కాయగూరలను చాలసేపు వుడికించినచో నీరంతయును యిగిరి పోయినపిమ్మట వాటిపైని తెల్లనిగుండ కనబడును.

13. చేపలు మున్నగు సముద్రపదార్థములను పాలనుచేర్చి అల్యూమినం పాత్రలో ఉడికించి తినినచో తినినవారికి తినగానే జబ్బుచేయును.

14 పాలను గ్రుడ్లను కలిపి (కస్టర్డు) కొన్ని గంటలసేపు అల్యూమినంపాత్రలో నిలువయుంచిన పిమ్మట దానిని తినుటవలనగూడ జబ్బుచేయును

15. కోడిపిల్లమాంసము, పందిమాంసము ఆవుదూడమాంసము మున్నగు వాటిని ఉప్పువేచి అల్యూమినం పాత్రలో నుడికించి దానిలోనే 12 గంటలసేపు నిలువయుంచి పిమ్మట తినుటవలన వారికందరికిగూడ చాల విషబాధ కలిగినది. దొరతనమువారీ విషయమునుగూర్చి 1920 మొదలు 1925 వరకును పూర్తిగా పరీక్షగావించిరి. ఫెడరలుట్రేడుకమీషనువారు 5 యేండ్లలో 150 మంది సాక్షులను విచారణచేసి జిలుగుగా టైపుచేసిన 400 పేజీలుగల ప్రకటనము (540 డాకేటు) గావించిరి. పిమ్మట ఎడ్వర్డు ఎం యావెరలుగారు అఫీషియలు రిపోర్టుపంపిరి. అపుడు సాక్ష్యమిచ్చిన వారిలో ప్రొఫెసరులు, డీనులు బయాలజిస్టులు, టాక్సికొలజిస్టులు మున్నగువారు పెక్కుమంది యుండిరి. అమెరికాలో ప్రసిద్ధికెక్కిన చాల కళాశాలల ప్రొఫెసరులు చాలమంది సాక్ష్యమిచ్చిరి.

:(o):

# కనులగప్పిన మోహము

శ్రీ బ. రాధాకృష్ణమూర్తి.

భాస్కరుడు యల్. యమ్. పి. పరీక్షయందు కృతార్థుడై యింకను రెండవవత్సరము గడువలేదు. కాని యాయన తెలివితేటలవల్లను, యదృష్టమువల్లను కీర్తి దిగంతవిశ్రాంతమై వెలుగొందుచుండెను. ప్రస్తుతమాయన స్వంతముగ వైద్యశాల నొకదానిని జాతపురమునందు స్థాపించెను. సహచారిణియగు సరయుతప్ప యితరులెవ్వరాయన గృహమున లేరు.

భాస్కరుడా గ్రామమున సర్వసౌభాగ్య సంపదలతోడను, నుదారపూరితస్వభావముతోడను, ప్రజానురాగము సంపాదించి గులకరాలలోని వవు విందమువోలె ప్రజలలో నలరారుచుండెను. ఆయనయెడల నాపురవాసులకు గౌరవ ప్రేమాదులుండెడివి. వారాయనకు జేదోడువాదోడునై యుండెడివారు.

ఆయన ప్రతిదినమును స్వస్థాపితౌషధాలమునకేగి మామూలుగా రమారమి రాత్రివేళలనెనిమిదిగంటలకు ఇలుసేరెడివాడు. కాని యవసరకార్యమున్నపట్టున యింకను కొంచెము ప్రొద్దుపోయి వచ్చెడివాడు ఆయన రోగపీడితులయెడ దయార్ద్రహృదయుడై పని చేసెడివాడు.

సరయూభాస్కరు లిరువు రన్యోన్యమైత్రితో మెలగెడివారు. సరయూ పతిభక్తి ప్రశంసనీయము. ఆమె భర్తయాజ్ఞానుసరణియై మెలగెడిది.

పతి కడ్డుచెప్పేదికాదు. ఆమె గృహకార్యనిర్వాహక మొనరించి కావ్యపఠన మొనర్చెడిది. సరయుకు పలు కావ్యవిషయములు కరతలామలకములు. ఆమె సద్గుణము లామెకెంతయు వన్నె దెచ్చెడివి. సహజ సౌందర్యవతియగుటచే నామె ధరించెడి యాభరణములన్నియు నామె సౌందర్యాతిశయమును జూపుచుండెడివి.

భాస్కరుడున్నతపదవి సంపాదించినయధికారుల స్నేహము సంపాదించెను. ఆయన కాలము ననుసరించి పాశ్చాత్యపద్ధతుల నవలంబించెడివాడు. జాతపురమునకు రమారమి మూడుక్రోసుల దూరములోయున్న కొనవల్లియందు నివసించు మోహనరావుగారికిని భాస్కరరావుగారికిని చాల స్నేహముండెడిది. వారిరువురు ప్రాణస్నేహితులై తిరిగెడివారు.

౨

అది శనివారము భాస్కరుడు మోహనరావుగారింటికేగెను. వారు చిరపరిచితులగుటంజేసి,

మోహన:-భాస్కరరావుగారూ! నిన్న మనము చూచి నదృశ్యమెట్లున్నది?

భాస్క:-మీకు తెలియదా! మీయూహయే నాయూహగదా!

మోహ:-అవును, అట్లయిన నామనస్సునకు నచ్చినదనియే చెప్పదలంచితిని. మీకుకూడ నచ్చినదనియే నానమ్మకము.

భాస్క:-అవును. చాలబాగున్నది. అట్టి సౌందర్యవతిని నేనెన్నడును చూచియుండలేను. సరి యింక నిన్న నాతోచెప్పినపని చేసినారు.

మోహ:-ఆ,

భాస్క:-మన కనుకూలమేనా?

మోహ:-కాకేమి?

భాస్క:-సరి, నేను యీదిన మవసరకార్యముపై వెళ్లుచున్నాను. రేపు వచ్చెదను.

అని భాస్కరమోహనులు గతదినము తాము జూచిన స్త్రీవిషయమై మాట్లాడుకొనిరి. అంతట భాస్కరుడు జాతపురములోని గృహము చెంతకు చేరెను.

3

రాత్రి చాలప్రొద్దుపోయినది. సరయూ పతికై నిరీక్షించుచున్నది. వీధిలో పాదధ్వనియైన సమయములందెల్ల పతివచ్చుచున్నాడని యామె తలచెడిది. కాని యెంతకాలముగడచినను భర్త రాలేదు. ఆమె యాలోచన నాసాగర తరంగముల నడుమ చిక్కుకొనెను.

భర్తపై యామెకు నానాటి కనుమాన ముదయించుచుండెను. ఆతడు పూర్వమువలె కాక యిప్పుడు గృహమునకు చాల ప్రొద్దుపోయినదాక వచ్చుటలేదు. మొదటమొదట రోగులజూచుటకై వెళ్లుచున్నాడని తలచెడిది. ఆమె కనుమానము హెచ్చినది. ఏమిచేయుటకును తోచదాయె.

ఇంతలో వీధితలుపు చప్పుడయ్యెను. హఠాత్తుగా నెవరో లోనికరుదెంచిరి. సరయూ యిదివరలో నెవ్వనికై నిరీక్షించుచున్నదో యీ వ్యక్తినే కన్నులగాంచినది. క్షణభంగుర సంతోషముదయించెను. ఆ వచ్చినదామె భర్తయగు భాస్కరరావుగారే.

భాస్క:-ఇంకా భోజనంచేయలేదా?

సర:-మీరురానిదే?

భాస్క:-నేవచ్చినంతవరకు వేచియుండవలసిన పనియేమి? ప్రొద్దుపోయిన భోజనము చేయరాదా?

సర:-మీరు యీలా వేళదప్పి వచ్చెదరని నేను తలచలేదు. ఇదివరకు కన్న యిప్పుడు పనులు యెక్కువయై యుండనోపు. అని కొంచెము కష్టముగా ననెను.

భాస్క:-ప్రొద్దుపోయినది వడ్డించు. వారిరువురు భోజనశాలలోని కేగిరి.

మరునాడు సాయంత్రము భాస్కరరావుగారు కొనవల్లిలోని మోహనరావుగారింటికేగుటకు బయలుదేరిరి.

సరయూ:-ఎచ్చటికో వెళ్లుచుంటిరి. నేడైనను పెందలకడ తిరిగి వచ్చెదరా?

భాస్క:-చాల యవసరమగు కార్యమునై నేను కొనవల్లి వెళ్లుచుంటిని బహుశః రాత్రి 3 గాని లేక రేపుదయముగాని వచ్చెదను. నీవు బండి పోగనే భోజనముచెయ్యి. అని త్వరితగతిని భాస్కరుడు వెడలెను.

ఆయన భార్యను మోసగించితినిగదా యని సంతోషాక్రాంతుడయ్యెను. అశ్వశకటముపై నాయన కొనవల్లి చేరెను.

భాస్కరుడు మోహనరావుగారింటికేగు సరికాయన యింటలేమింజేసి భాస్కరుడు గతదినము తాగాంచిన సుదతిగృహమునకేగెను.

అంతకుమున్న మోహనరావుగారా కమల కెఱింగించిన విషయములచే నామె చిరపరిచితవోలె మాటలాడసాగెను.

కమల:-ఓహో! భాస్కరరావుగారూ! యిచ్చట దయచెయ్యండి నాపై మీకుగలిగినదయకు నాకు చాలాసంతోషము.

భాస్క:- కమలా యిది లోకసహజమేకదా! అనుచు వారిరువురులోనికేగిరి.

భాస్కరుడు నాడు యిల్లుచేరెను.

* * *

౪

దినములు గడచినవి క్రమముగా భాస్కరుని దుశ్చేష్టపూరితమైన నడత సరయూనకు దుస్సహమయ్యెను, క్రమముగా నొండొరులభావముల నసూయాబీజములు మొలకలెత్తెను. ఆబీజములు మొలకలెత్తిననాటనుండి దినదినాభివృద్ధి జెందుచుండెను.

ఆహా! కాలమెంతలోమారెను! ఒండొరుల యన్యోన్య ప్రేమకు మారుగా నసూయజనించెను గదా! కటా! మోహమెట్టికార్యములనైనను జేయించునుగదా?

ఒకనాడు భాస్కరుడు కమలగృహము జేరుతరి కమల "నేనుజెప్పినది మరచితిరా?" యని ప్రశ్నించెను. అందులకు భాస్కరుడు తానామె చెప్పినది మరువలేదనియు, తాను స్వయముగ సరయూను చంపనుంకించి సమయమునకై వేచియుంటిననియు యావద్వృత్తాంత మామెకెఱింగించి నాటి కామెను శాంతపరచెను. భాస్కరుని పలుకులవలన కమల సంతోషాక్రాంతయై "అట్లయిన యిక మనకు సౌఖ్యదినములు చేరువచ్చుననితలచవచ్చునా?" యని యడిగెను. భాస్కరుడు "నిరభ్యంతరముగా" యని చెప్పి యిరువురు లోనికేగిరి.

నాడు భాస్కరుడు యిల్లుజేరి తనకోటునొక మేకునకుందగిల్చి బయటకేగెను. తలవనితలంపున యది క్రిందపడి యందుండి యొకానొక ఛాయాపటము బయల్వెడలెను. దానియందు చిత్రముల యడుగుభాగమున "కమ. భాస్కరరావులు" యనునక్షరములు వ్రాయబడియుండెను. అందు భాస్కరరావుగారి యొక్కయు ఒక స్త్రీయొక్కయు ఛాయాచిత్రములు సరయూనకు గన్పట్టెను. దానంజేసి సరయూ తనభర్తకును కమలకును పరిచయమున్నటుల గ్రహించెను.

ఇంతలో భాస్కరుడు లోనికరుగుచుం సరయూ "ఇకనైనను మీదుశ్చర్యల కంతముగలుగదా?" యని యేమియెఱుఁ గొంచెము కఠినముగ భాస్కరుని ప్రశ్నించెను. అందులకు భాస్కరుడు తానేమియు నెఱుగనని జవాబిచ్చెను.

వారిరువురి సంభాషణ ముగియు తరి సరయూ నేత్రము లశ్రుపూరితములయ్యెను. పాప మాయబల యేమిచేయగలదు? తమకుదుర్గతి సంప్రాప్తమయ్యెనని తలంచెను.

పాపము! సరయూ పతికిని కమలకును పరిచయమున్నట్లు తెలిసికొనగలైను. గాని నిజభర్త యొనరించబోవు దుష్కార్యపు సంగతి నింతైనను తెలిసికొనలేక పోయెనుగదా!

ఆహా! భాస్కరుడెట్టి దుర్మదాంధుడు? ఎట్టి కార్యము నాచరింప సమకట్టెను.

* * *

౫

తూర్పు తెల్లవారెను. భాస్కరుడుదయించెను. భాస్కరరావుగారి యింటితలుపు తెరువబడలేదు. అరుణుడు సువర్ణచ్ఛాయాధరుడై దేదీప్యమానంబుగ మింట ప్రకాశించుచుండెను. ఎంతకాలము గడచినను భాస్కరరావుగారి గృహద్వారము తెరువబడలేదు.

మెల్ల మెల్లన సాయంతనము కాజొచ్చెను. భాస్కరరావుగారి గృహవిషయమై పురప్రజల కనుమానముదయించెను. ప్రజలా వృత్తాంతము రక్షకభటాధికారి కెఱింగించిరి. రక్షకభటాధికారి కొలది రక్షకభటవర్గముతో భాస్కరరావుగారింటికి వచ్చి తలుపులు బగులగొట్టి. లోనికేగిరి. ఏమియుగన్పట్టలేదు. వారు శయనాగారమునకేగిరి.

ఆహా! అద్భుతము! ఆశ్చర్యము! అనాచరణీయము! దుర్భరము! దుస్సహము!!

కొంతవడికి "హత్య! హత్య!" అను గంభీరమైనపలుకులు రక్షకభటాధికారి నోటినుండి యొక్కుమారుగ వెలువడ వారందరొక్కసరిగ నాశ్చర్యమందిరి. రక్షకభటాధికారి "అబ్దుల్! వెంటనే పోయి డాక్టరుగారిని తీసికొనిరా" యని పలికిరి. వెంటనే అబ్దుల్ డాక్టరుగారికై పరుగిడెను. ఆయింట నింకెవ్వరును లేరు. సరయూ చంపబడి శయనాగారమందలి మంచముపై నుండెను.

ఆమె శరీరమందలి యొక్క యాభరణమేనియు లేదు. ఆమె కంఠమందలి కత్తితో పొడచిన గురుతులుమాత్రము కలవు. వస్త్రములన్నియు రక్తముచే తడసియుండెను.

డాక్టరుగారువచ్చిరి. శవపరీక్ష జరిగెను. కత్తిచే పొడవబడి చంపబడినదని డాక్టరుగారు చెప్పిరి. కటా! ఎట్టి పతివ్రతాతిలకంబున కెట్టిదుర్మరణము సంభవించెను!

రక్షకభటాధికారి తమ తీక్ష్ణదృక్కుల గదియందలి నలుగడల ప్రసరింపజేసిరి. క్షణములో వారిదృక్కులొకానొక వస్తువుపైబడెను. వెంటనే వారచ్చటకేగి దానిని పైకెత్తిరి. అది రక్తమయమైన ఖడ్గము. దానిపై 'అ-భా-రా' యను నక్కరములు కొంచె మస్పష్టముగా గన్పట్టుచుండెను. రక్షకభటాధికారి "డాక్టరుగారూ! దొంగ చిక్కినాడు. ఇదిగో ఖడ్గము దీనిచేతనే సరయూహత్య గావింపబడినది" అని యాఖడ్గమును దానిపై యక్షరములను డాక్టరుగారికిచూపి యాయక్కరములబట్టి యీహత్య భాస్కరరావుగారిచే చేయుపడినదని తెల్పిరి.

భాస్కరరావుగారి యింటిపేరు 'ఆనపూరై' యుండెను. 'అ-భా-రా' వారి నామమునకు సరిపోవుటచేతను, వారిగృహమునుండి పలాయను లగుటచేతను వారే హత్యచేసిరని నిరూపించిరి.

ఆహా! మోహమెట్టి నీచకార్య మొనరించెను. సకల సద్గుణరాశియై, సహజ సౌందర్యఖనియై, సదాపతిమాట జవదాటకయున్న భార్యను, యెన్నడును విడనాడనని ప్రమాణపూర్వకముగ వివాహమాడిన భార్యను ఖడ్గముతో చంపుటయా?

ఔరా! భాస్కరుడట్టి కార్యము నాచరించుట కాతడు పాషాణహృదయుడై యుండనోపు! మోహాంధకారమున నిట్టిదేకదా?

# వృద్ధులనుసరింపవలసిన విధులు

శ్రీ యం. కృష్ణస్వామినాయుడు.

వృద్ధాప్యమందు దేహమున జీర్ణశక్తియు, మలమూత్ర విసర్జన అవయములయొక్క శక్తియు తగ్గిపోవుచున్నది. దేహమున నెత్తురు తగ్గుటచే నరములు మృగవుగాను తెలుపుగాను మారుచున్నవి. దీనివల్ల బలము తగ్గుచున్నది. నరములు తన పనులను సగము సగము చేయుచున్నవి. గనుక మనుష్యుడు నడిమివయస్సు పొందినతోడనే తన ఆహారవిషయములందు కొన్ని మార్పులు కలుగజేసికొనవలయును. వయోధికారంభములోనే గమనించవలసిన అవస్థలను విధులను తెలుసుకొన్నయెడల, పూర్తిగ ఆరోగ్యముగ నుండవచ్చును. వీటి ముఖ్య నిబంధనములు యేమనిన, జీర్ణముచేసికొన వీలులేనిదియు, అనారోగ్యమగువస్తువులను అతిజాగ్రత్తతో త్రోసివేయవలయును. బలముగల రోజులయందు చెడుపుచేయని వస్తువులు వయోధిక కాలమందు చెడుపుచేయును. వానిని వర్జించవలసినది.

అమితమయిన భోజనము అన్నకోశమునకు అధికభారము నిచ్చుచున్నది. గనుక మితమైన భోజనమునే ఎప్పుడును భుజింపవలయును. సులభముగ జీర్ణమగునటువంటిదియు, మంచిబలము నిచ్చునటువంటి వస్తువులను వీటిలో ప్రముఖముమనవి పాలు. కావలసియుండిన బలమునిచ్చునట్టి మృదువయిన మాంసమును భుజించవచ్చును. మిక్కిలి వృద్ధులును పండ్లూడినవారును, తమ ఆహారము నమలకుండనే మ్రింగివేయుచున్నారు. దానిచే జీర్ణము పూర్తిగాకాక అజీర్ణమునకు కారణమగుచున్నది. గనుక పండ్లశుభ్రతను గమనించవలయును. ఈచిన్న అయుధములు జీర్ణించుపనిలో ముఖ్యమయిన కార్యమును చేయుటచే పండ్లను జాగ్రతగ నుంచుకొనవలయును. చెడిపోయిన పండ్లను తీసివేయవలయును. పడిపోయిన సహజమయిన పండ్లకుబదులుగా కట్టినపండ్లు పెట్టుకొనడము మిక్కిలి శ్రేష్టము. అయితే వాటిని పదేపదే శోధించి ఇగురులకు తగినట్లుగా నుంచుకొనవలయును.

ఋతువులకు తగినట్లుగా ఆహారమున మార్చుకొనవలయును. మితమయిని ఒకే నిదానమైన ఆహారము భుజించవలయును. వీటియందు నాల్గవతూరి భుజించు ఆహారము శయనించుటకు మునుపు మితమైనదియు సులభముగ జీర్ణముకాగలదియు నగు నదిగా యుండవలయును;

మనము ధరించు వస్త్రములు ఉష్ణమయినటువంటివిగను, తీరుగానుండవలయును. అటుల చేయుటచే దేహమునకు సమయమున శీతోష్ణమును ఎల్లప్పుడు యుండునటుల చేసికొనవచ్చును.

దేహమును, మనసును నిదానమయిన అభ్యాసములోను, చురుకుదనములోను, చక్కగనుంచుకొనవలయును.

రాత్రులయందు మిక్కిలి నిదురపోవలయును. పడకలో సుమారు 9 ఘంటలు గడుపవలయును. చలికాలములయందు పడక గదిని 60 గ్రీల వుష్ణములో నుంచుకొనవలయును. మనోవికారము నిచ్చు విషయములను వర్జించవలయును. పైచెప్పబడినవిని గమనించి నడచుకొనినయెడల దేహమును ఆరోగ్యముగా నుంచుకొనుటయేగాక జీవనకాలమును కొంచం యెక్కువచేసికొనవచ్చును.

# అరటి

డాక్టర్ యస్. శేషగిరిరావు, ఎల్. ఐ. యమ్.

అరటి భారతీయులకు కడుంగడు ప్రియమైనది; ఉపయుక్తమైనది. అందువలననే కల్పవృక్షమనతగిన అరటి ప్రతిభాగముయొక్క యుపయోగమును భారతీయులు కనుగొని యుపయోగించుచున్నారు.

శుభసమయములందు అరటిచెట్లతో గృహములను, మందిరములను పందిళ్లను అలంకరింతురు. అరటిచెట్లను కట్టుటతో యెంతటి అనాకర్షవంతమగు ప్రదేశమైనను శోభావహమై కానబడుచుండును. అరటిమూట, దొప్పలు, కాయలు, పండ్లు ఆకులు, దుంప, దూట, కడకు చెత్తకూడ ఉపయోగింపబడుచున్నది.

భగవంతుని ప్రసాదముగ అరటిపండ్లుపయోగించుచున్నవి. అరటిపండ్లు లేనిదే ఆంగ్లేయులు భోజనముచేయరని చెప్పబడియున్నది. దీనినిబట్టి ఆఫలమందలి గుణమును కొంతవరకు గ్రహింపవచ్చును. ఆఫ్రికాదేశములో అరటిపండ్లను ప్రధానాహారముగ నెక్కువమంది యుపయోగింతురు. వెస్టుయిండిస్, జమయికా మున్నగు ప్రదేశములందు కదళీఫలములే ముఖ్యాహారము. ఉష్ణదేశములందు గోధుమరొట్టెలకు బదులు అరటిపిండి రొట్టెలను తినుచున్నారు. అరటిపండ్లలో ఏ, బి, విటమినులున్నవని నిర్ధారణ చేయబడినది. మలబారు ప్రాంతములందుండు కేద్రంపళమను ఒకవిధమగు అరటిపండ్లను, చక్రములుగకోసి తైలమందు వేచి ఫలహారములుగ ప్రతియింటను తినుచుందురు. వీటిని యితరదేశములకు యెగుమతి చేయుచున్నారు. అరటికాయలను యెండించి పిండిచేసి డబ్బాలయందు యెక్కించికూడ విక్రయించుచున్నారు. ఈపిండిని రోగులకును బిడ్డలకు ఆహారముగ యిచ్చుచున్నారు. ఈపిండితో బిస్కత్తులను తయారుచేసి Banana Biscuits అని అమ్ముచున్నారు.

అరటికాయలను గృహమందు కూరలు వగయిరా ఉపయోగించు విధమును ప్రతిగృహిణియు యెరింగియున్న కారణమున ఆవివరములనువదలి వైద్యసంబంధమగు విషయములను కొన్నింటినిమాత్రము యిట వ్రాయుదును.

లేతఅరటికాయచూర్ణము వగరుగనుండును. ఇది ప్రమేహము, విదాహము, రక్తపైత్యము, నేత్రరోగము, క్రిమిరోగము, గుదరోగములను శమింపజేయును. వీర్యమునకు చలువజేయును. ఎక్కువ మోతాదునచో విరుగుడుగ మంచినేతిని సేవించెదను.

ముదురు అరటికాయచూర్ణము రక్తపైత్యము, ప్రదరము, యోనిరోగము, మేహము వీటి నుపశమింపజేయును. వాతము, చలువ విరేచనబద్ధము జేయును, దీనికిని నెయ్యి విరుగుడై యున్నది.

పెద్దగింజలుండు అరటికాయ చలువజేయును. క్రిమిని, పైత్యమును పోగొట్టును, విరేచబద్ధమును గురుత్వముజేయును.

అరటిదుంప, వ్రేళ్లు, దూట, పొత్తి, వీటిరసము స్వాదుగను వెగటుగనుండును. ఈరసము చలువ, వాతము, వీర్యపుష్టిచేయును, రక్తపైత్యము, వాతము, రక్తవిరేచనములు, రక్తస్రావము, మూత్రకృచ్ఛ్రము, అతిసారము, కుసుమరోగము వీటిని పైరసము హరించును.

అరటిపండు వేడిచేసి నీరుపెంచును. మేహశాంతి, వీర్యపుష్టి, బలముచేయును. ఆలస్యముగ జీర్ణమగును. చిక్కని రక్తమును బుట్టించును. సంతోషము నిచ్చును. గుండెలను, పొట్టనుమృదువుపరచును. శోకను, పైత్యమును, పొడిదగ్గును, ఆకలి దప్పులను అణచును. కాక శరీరముగలవారికి పుంసత్వమును హెచ్చించును.

అరటిపండ్లను బెల్లముతోగాని పంచదారతోగాని కలిపి పచ్చడిచేసి తినినయెడల వాతపైత్యము గిట్టును.

కొండ అరటి శైత్యముచేయును. బలమునిచ్చి శుక్రమును వృద్ధిచేయును. జీర్ణమగుట కష్టము గురుత్వముచేయును.

బొంత అరటి పైత్యమును హరించును. శుక్రమును వృద్ధిచేయును. రక్తపిత్తము, ప్రదరోగము, రక్తదోషము మున్నగువాటిని హరించును. అరటినీళ్లు చేగగనుండును. చలువజేయును. మలమును బంధించును. దప్పి, తాపము, మూత్రకృచ్ఛ్రము, అతిసారము, వీటిని హరించును.

శ్యామల లేఖలు ౭.

# సహనశక్తి.

ప్రియమైన సరళా!

నిజముగ నీవదృష్టశాలివి; లేకున్న వివాహమునకు ముందుగ నీకీ యావద్భారతయాత్ర యెట్లు తటస్థించగలదు? ముందు ముందు జీవితపథములో పడితే దేశంలోని చిత్రవిచిత్రాలను చూడవచ్చు చూడలేకపోవచ్చు, ఆ కారణంచేతనే నాన్నగారు ముందుగా యీ యాత్రను యేర్పాటుచేశారు. ఇందుకేంగాని యింకొక విషయానికి మీ బావగారు చాలా సంతోషిస్తూవున్నారు. ఈ వృద్ధాప్యంలో మీ నాన్నగారి హృదయంలో అనుభవమువల్ల జనించిన యీ విశాలభావాలు నిజంగా స్తుతిపాత్రమయి వున్నాయని ఆయన పదేపదే అంటూవున్నారు. ఛాందసము ఆచారము, నియమము, అనే పెనుభూతానికిచిక్కి కృశించిపోయిన యీ హిందూ సంఘపు కట్టుబాట్లకు బలియై యేభైయేళ్లుగడపిన నాన్నగారు యీవృద్ధవయసులో యిలాగు తిరగడము ఒకమహత్తర విషయంగాక వేరేమిటి! మీయాత్రా సంఘంలో అన్ని వర్ణాలకు ప్రాతినిధ్యతవున్నసంగతివిన్న మా యిరుగుపొరుగు మన సోదరీమణులు—అంతేగాదు సోదరులుకూడా యిదేదో మహాపరాధంగా—చేయగూడనిపనిగా తలంచుతూ ఏమిచోద్యమమ్మా అంటూ ఆశ్చర్యపడుతున్నారు.

సంస్కారంలోపడివున్న నాకు యిది అంత యెక్కువగా కనబడటము లేదుగాని నీవు వ్రాసిన యింకొక విషయముమాత్రము నాకు చాలాసంతోషం కలిగిస్తూవుంది. ఈయాత్రాసమయాన్ని నీకాబోయే భర్తనుకూడా రమ్మని మీనాయనగారు ఆహ్వానించడము నాకు చాలాసంతోషం. ఈవిషయానికి నాన్నగారికి మాయభివందనాలు తెలియజెయ్యి.

సహనశక్తి మనవాళ్లలో తక్కువగావుంది అని నీవు వ్రాశావు. ఈ ముందు జరుగబోయే యాత్రవిషయమై బయల్దేరిన గుసగుసలే నీపై యభిప్రాయానికి కారణమని తలుస్తాను. సంఘం మూర్ఖానికి యెప్పుడుదిగిందో అప్పుడే సంఘంలో వుండవలసిన సహనశక్తి నశించింది. ఎవరన్నా నిజాన్నిగమనించి దాన్ని అనుసరించి పోవ

డానికి పూనుకుంటే అదిచూచి మనవాళ్లు సహించ లేకుండా వున్నారు. ఈమధ్య యిక్కడకు బ్రహ్మసమాజిక కుటుంబమువచ్చింది. ఆకుటుంబములోని వారంతా చక్కగా చదువుకున్నారు. చదువుకున్నాముగదా అని విర్రవీగి ఒకమూలకూచుని లేనిపోని గర్వాలుకల్పించుకొని కాలంగడపక-యీకుటుంబములోని స్త్రీలు చక్కగ ప్రసన్నవదనాలతో యింటిపనులను స్వయంగా చేసుకుంటూ యిరుగుపొరుగు వాళ్లతో గౌరవప్రదంగా కలుపుగోరుతనంగా మసలుతూవుంటారు. హృదయపవిత్రతతో వారికిపని వుందిగాని. యితరమైన కృత్రిమపు యెక్కువ తక్కువలతో వారికి యెంతమాత్రమున్న పనిలేదు. తోడిచెలికత్తెలంటే అభిమానము, యింటగల దానితో సంతృప్తి, యివన్నీ మాకు ఆనందం కలిగిస్తూవున్నాయి. అందువల్ల మా రెండు కుటుంబాలకు చక్కని ఆదర్శప్రాయమైన మైత్రి యేర్పడింది.

వారు మాయింటికి వస్తూవున్నట్టే యిరుగుపొరుగు యిండ్లకు మొదటవెళ్లేవారు కాని అక్కడ వాళ్లను అంతఉత్సాహంగా ఆయాయిండ్లవాళ్లు ఆదరించక పోవడమువల్ల కొంచము హృదయంలో చింతబడ్డారు. అంతటితో ఆయిరుగుపొరుగువాళ్లూరుకొనలేదు. ఆయింటివాళ్ల పద్ధతులను విమర్శించేవాళ్లు, మడిలేదట, తడిలేదట, అచారములేదట, గిన్నెలన్నీ పనిమనిషిచేత తోమించుతారట! యీవిధంగా ఆశ్చర్యంగా చెప్పుకొనడము మొదలుపెట్టారు. కాని యింతకూ మాయింట మడిలేదు, తడిలేదు పరిశుభ్రతే ప్రధానంగా తలుస్తూ అన్నిపనులు చేస్తూవుంటూ; అటువంటిసమయంలో వాళ్లు నన్ను యేమిన్నీ అనలేదు, పాపం యీ కుటుంబంవారు బ్రహ్మమతావలంబకులవడమువల్ల సహించ లేక యీవిధంగా గుసగుసలాడుతూవున్నారు.

ఇంకొక వింతసంగతి ఈ క్రొత్తమిత్రులు మాయింటికివస్తున్నారనీ, వారితో మైత్రితో వుంటున్నామని, యిప్పుడిప్పుడే చుట్టుప్రక్క అమ్మలక్కలు రావడము మానేశారు మాయింటికి. నేను వెళ్లినా ముక్తసరిగా మాటాడి తప్పించుకు తిరగడము మూడురోజుల క్రితమే ప్రారంభమైంది. కాని వీళ్ల వర్తనం నాకు నవ్వుపుట్టిస్తున్నది. రానందువల్ల నాకుపోయేది యేమిన్నీ కనబడడములేదు; కాని నేను యింతటితో వీళ్ళని వదలను, బోధచేసిచూస్తాను. ఆ తరువాత యేమౌతుందో వ్రాస్తాను.

ఇట్లు,
నీ శ్యామల.

# మాయలసరళి

(మాతృక! విలియంలీక్వేది.)

వనవిహారి

## లలిత

(పదునొకొండవ ప్రకరణము.)

సంధ్యాకాలపు అరుణకాంతులమధ్య నామె అత్యంతరామణీయకముగ వెలయుచుండెను. ఆమెనయనములు మిలమిల మెరయుచుండెను. ఆ తనులతాసోయగమును తిలకించి నేనట్టులే నిలచిపోయితిని.

"రోడ్డువరకును నేను రావచ్చునా?"

"ఆ, నిస్సందేహముగ" నే నామెప్రక్క నడచుచుంటిని. అడుగులు మందముగ పడుచున్నవి. ప్రక్క నుండియు ఆమె సుందరవదనమును అపుడపుడు తిలకించుచు తృప్తి ననుభవించుచుంటిని. అందమున యీమెను మించగలవ్యక్తి వేరొక్కతె యుండదని నే ననుకొంటిని. మాధవరావు చెప్పినమాట లంత విశ్వసనీయములు కావనుకొని అతని వృద్ధాప్యమందలి విపరీతపు జాగ్రతకు నాలో నేను నవ్వుకొంటిని.

అటులు నడచుచున్న సమయమున మే మిరువురమును చాల విషయముల గురించి ప్రసంగించితిమి. ఆమెకు సంగీతముయెడ యెక్కువ అభిమానమని తెలిపినది. సార్వతమన ఆమెకెక్కువ ప్రేమయనికూడ నేను గ్రహించితిని. పిమ్మట మేము యిదివరలో ప్రయాణ మొనరించిన ప్రదేశములగురించి మాటలాడితిమి.

ఇంతలో వృక్షచ్ఛాయక్రిందనున్న ఒకఆసనము కానుపించగ అట కొంచముసేపు కూర్చుందమంటిని. ఆమె అందుల కంగీకరించెను. అక్కడకూడ పలువిషయములగురించి మాటలాడుచు "మీకు కొంతకాలము దృష్టిపోయినదని విన్నాను, అదినిజమా!" అని లలితయడిగెను. "ఔను కొంతకాలమువరకు నేనంధుడనైయుంటిని.

"అబ్బా" అని భయవిహ్వలమై విశాలనయనములతో నన్ను చూడదొడ

గెను. ''అంధులు పడెడుబాధలు కనులు కలవార లూహించనైన నూహించలేరు. మరల మీకు దృష్టికలుగుట మహాదృష్టము.''

''అది, నిజముగ మహాత్మ్యమే. మనదేశమునగల పెద్దపెద్ద వైద్యులనందరికిని నాస్థితియెఱింగించితిని. నాకు దృష్టివచ్చుట గగనకుసుమమని వారనిరి. అట్టి పరిస్థితులలో ఒకనాడొక వైద్యుడు తాను చికిత్స నొనరింపగలనని చెప్పెను. సరేయని ఆతనికడ చికిత్సనందితిని. తనంత తానెటులువచ్చెనో అట్టులే ఆవైద్యుడు నాకు కనుచూపు వచ్చుసరికి మాయమాయెను.

''తరువాత ఒక్కమారేనియు వచ్చి మిమ్ము చూడనైన లేదా?''

''తానుగావించిన చికిత్సకు తగిన పారితోషికమునైన యిచ్చుట కవకాశ మీయలేదు.''

''ఆశ్చర్యము! కథలలో అద్భుతసంఘటనలను చూచి ఆశ్చర్య మందెదము కాని సత్యముగ అపుడపుడు జరుగుచుండువిషయములు మరింత ఆశ్చర్యజనకములుగ నుండును.''

''నాకును ఆశ్చర్యజనకముగనే యున్నది. అన్ని ఆసలువదలుకొనిన యనంతరము నాకు చూపుకలిగినదనిన యింక నేనెంతటి ఆశ్చర్యమున జిక్కియుందునో నీవే నిర్ణయించుకొనవచ్చును.'' అని నేనంటిని.

''క్రొత్తజన్మమెత్తి క్రొత్తజీవనమును గడపుచున్నయట్లుగ మీరు తలంచవలయును. నిజముగ మీవలె క్రొత్తగ జీవితము నారంభించుటకు అవకాశము లభించునెడల నేనెంతయు సంతసింతును.''

ఆమె కంఠమందొక వింతపట్టుదల కానవయ్యెను. ఆసమయమున ఆమెహృదయమందు కొలది నిరాశకూడ ఉదయించినటులు నాకనుమానము కలిగెను.

''కాని క్రొత్తజీవితమును ప్రారంభించుటకై నీవు తహతహపడరాదు.'' అని నేనంటిని.

ఆమె చిన్ననిట్టూర్పువుచ్చెను.

''మానవులకందరికిని యేదియో యొకవిధమగు విచారముండుట సహజము'' అనుచు ఆమె జాలిగొలుపు కనులతో నన్నొక క్షణమువరకు తిలకించి అనంతరము శిరమువంచెను.

ఆసమయమున మా యిరువురలో ఒకరియెడ నొకరికి ఒకవిధమగు నమ్మకము కలిగెను. ఆసమయమున ఆకసమందలి మెరుపువర్ణములు నశించుచుండెను. అటనున్న వృక్షములక్రింద చీకటులు చేరుకొనుచుండెను. ఆసమయమున మా చుట్టుప్రక్కల నెవ్వరును లేరు, మా యాసనమునుండి లేచి మెల్లమెల్లగ అడుగు లిడుచుంటిమి.'' ''My Lady's Garden'' ప్రక్క ఆవరణ పచ్చనిగడ్డితో ముఖములు కప్పబడిన భూభాగమువలె ఆఖర్వవంతమై యొప్పుచుండెను.

"నీవు యువతివి, ఇంకను సరియైన జీవితమును నీవు ప్రారంభించియైన యుండవని నేను తలంతును. అటువంటిసమయమున మరల జీవిత మారంభించుటకు కుతూహల పడనేల?''

''నిజమే; అది వింతగ కానుపించవచ్చును. కాని నాకావాంఛ కలదు.''

''అటులైన నీగతజీవితము విషాదమయమైయుండెనా?'' ఆసమయమున మాధవరావు మాటలు నాకు జ్ఞప్తికివచ్చెను.

"నిరాశలతో కూడుకొనిన అదృష్టవిహీన జీవితము నాది.'' అని లలిత మెల్లగ ననియెను.

''కాని తెలివిగలిగి, సౌందర్యముగలిగి, జీవితపథము నెరింగియుండిన నీవు విచారించి కృంగి అదృష్టమును నమ్ముచు నుండకూడదని యెరుగవా? నీకన్న పది వత్సరములు పెద్దనైన నేనీసమయమున చనువుమై యీవిషయములన్నియు చెప్పుచున్నాను.''

''చనవుతోగాదు అధికారముతో మీరీసలహాలనియ్యుడు. నాయెడ కబుణరస మొలికించు మీవాక్యములు నాకు కొంత శాంతి నలవడ జేయగలవు ''

''నాకంత గౌరవస్థాన మొసగబడినందులకు గర్వపడుచున్నాను. నీ సుఖదుఃఖముల నెల్లవేళల సగపాలు అనుభవించుటకు నేను సిద్ధముగ నున్నాను. ఈ లేతవయసునందే నిరాశకు లోనైనయెడల నీజీవితము దుఃఖభాజనమై యుండెనని నేను తలంచుచున్నాను.''

"—ఔను, సౌఖ్యమునకు దూరమైయుండెను. ప్రపంచమున కంతటిని నేనొక్కతెనే విపరీతమగు అసౌఖ్యమునకు లోనైయుంటినని తలంచుచుందును.''

''అది మనకు సహజము; బాధలకు లోనైయున్నప్పు డెవ్వరిమట్టుకు వార

ట్టులే తలంచుచుందును. మనకన్న విపరీతమగు అవస్థలకు లోనైనవారు చాల మంది యీ ప్రపంచమునగలరు. అట్టివారు ... ఆయిడుములనుండి తప్పించుకొని యుండిరి. అందువలన మన మధైర్యపడరాదు.'' అని నేనంటిని.

''అది నిజమో, నేనెరుగుదును. కాని ఆనందమునకు నిలయమగు వదనము సహజముగ విచారహృదయమును గప్పియుంచును. నన్నట్టివారిలో చేర్చవచ్చును.''

''ఆ విచారమువల్లనే పునర్జీవితమును నీవు వాంఛించుచున్నావు! నాకది సమంజసముగ తోచుటలేదు. నీతప్పిదముకానిదానికై యింకొకని—తప్పిదమునకై నీవు విచారించుచున్నావని నాతలంపు'' అని నేను మెల్లగనంటిని.

''మీరనునది నా కర్థమగుటలేదు. ఒకరితప్పిదమునకై నేను విచారించుటలేదు. ఏ విషయముగురించియు పశ్చాత్తాపమునందుచుండుటలేదు.''

''ఏది యెటులున్నను నీహృదయ మందింతటి దట్టమగు విచారము పెరిగియుండుట నాకు చింతను కలిగించుచున్నది.''

''మీదయార్ద్రహృదయమునకు నావందనములు కాని మీరు తలంచున దేదియును కారణము కాజాలదు.''

''కాని సర్వసౌఖ్యసంయుతమైయుండిన నీవిటులు విచారనిమగ్నవై యుండుటకు తగిన కారణము యెంత యోచించినను స్ఫురించుటలేదు. కాని నీ గార్హస్థ్య జీవనమైన సుఖవంతమైనదని నేను వినగలనా?''

''నాకు స్వాతంత్ర్యమున్నది. నాకు నేనె యజమానురాలను. పాడు ఆచారము లడ్డువచ్చినప్పుడు గాక మితర విషయములయందు నన్నడ్డువా రెవ్వరునులేరు. కాని కొన్నికొన్ని విషయములయందు నేను సామాజికాచారములపట్ల వ్యతిరేకాభిప్రాయములను గలిగియుందును'' అని లలితబలికెను.

తరుచు బాలికలకుండునట్లు ఊహాప్రపంచ విహారసమయమున ఉదయించు కోరతలే యీమెవిచారమునకుకూడ కారణము కావచ్చునేమో యనుకొంటిని. కాని ఆమెమాటలబట్టి ఆవిధమున నూహించుటకు వీలులేదు. విశ్వాసరహితమైన ప్రేమికుని చేయిదములే యీనిరాశకు–పునర్జీవన వాంఛకు కారణము కావచ్చునని పించినది. ధనము, సౌందర్యము, సకలసౌఖ్యములుండియు వికారసమయములందు హృదయమొసగి వరించినస్త్రీలు అనంతరము భర్తల అసహ్యకర వర్తనమువలన దుఃఖభాజనమగు జీవితములను గడపుచున్నవార లెందరోగలరు. నూటికి యెనుబది

మంది స్త్రీలవక్షాంతర్గత హృదయమందు చెదరిపోయిన ప్రేమగాథల విషాదఛా యలు యిమిడియుండును. ప్రథమప్రేమగాథలు మైత్రికి సహాయపడకుంటయు అనంతరము వారి వారి స్మృతిపథమునుండి తప్పిపోకయుండుటయు, ఆ విషయముల తలంచుకొని లోలోన ఆనందించుటయు ప్రతివ్యక్తికిని పరిచయమె.

కొంతసేపు నిశ్శబ్దముగ ముందునకు నడచితిమి. "నీవీ విచారమంతటిని మరచిపోయి శాంతి నందవలయును. ఇది నా హృదయవాంఛ. విచారింపవలదని నాకీసమయమున బాసనీయగోరెదను.'' అని నేనంటిని.

''మీకింత నాయెడల శ్రద్ధకలుగుటకు కారణమేమో తెలిపెదరా!''

''నీవన్యథాతలుపవలదు. మనయిరువుర పరిచయము స్వల్పమేమైనను, నీకు నాయెడల కొంత విశ్వాసముకలదని నాకు స్ఫురించుచున్నది. నీమిత్రబృందములో నొక్కనిగ నీవు నన్ను తలంచెదవని విశ్వసించుచున్నాను. అది నిజమేగదా?''

''మీరన్నదివాస్తము. అటులుగానిచో మనమిరువురము యిటులు నడచియే యుండము.''

''మిత్రుడనైన నేను నీహృదయమందలి భారము నెరుగగోరుదను కాని ఒక్కవిషయముమాత్రము మరవరాదు. ఈమానవుని హృదయమున పడిన విషయమంతటితో భద్రపథమున నుండునుగాని మరియొకచోటికెన్నంటికిని పోజాలదని నీవు నమ్మవలయును.'' అని నేను ఉద్రేకముతో బలికితిని.

"మీమీద నమ్మికలేకకాదు. కాని నాదుఃఖములను నన్నొంటరిగనే అనుభవింపనిండు.''

''నీమాటలు నాకాశ్చర్యమును గొలుపుచున్నవి. ఇప్పటికైనను ఆనందము నించుకరుచిగొనుము.''

''రహస్యములను హృదయమందేయుంచి పైకి సంతసమును వెలిబుచ్చగల శక్తి స్త్రీకికలదను విషయమును మీరెరుంగరా? ఐనను మిత్రునియెడల అటులు మెలంగలేదు. కాని యీ విషయమున ఆభారమును నేనేవహింతును.

"స్త్రీల కంతటిశక్తియుండిన నుండవచ్చును. కాని నీవుమాత్ర మిట్లు విచారమున జిక్కి దినములు గడుపరాదు.''

కాని యీ సంభాషణాసమయమున ఆమెహృదయమున కలత జనించినటులు

గ్రహించితిని. ఇదివరకుగల చురుకుదనము శాంతము కానరాదాయెను. అదియు గాక అట్టిసమయములందు సహజముగ స్త్రీ తనదుఃఖమును మరుగుపరచి నిశ్చింతగ వర్తించును. అందులకు విరుద్ధముగ లలిత వర్తించుచుండుట నాకు బోధ కాదాయెను.

"నేను ఒంటిగనై నిశ్శబ్దముగ బాధల ననుభవించెదను. నే నిటులుండుట మీకంత హితవుగనుండదు."

"నీవటులు మాటలాడరాదు." అని నేను విచారవదనముతో ప్రశ్నించితిని.

"నేను నిన్ను అనేకమారులు కలసికొనగల ననుచున్నాను. ఆసమయముల యందు నీవనినమార్పు నేను గాంచగలనేమో చూచెదను."

"నేనీ సమావేశసమయమున విచారమును వెలిగ్రక్కినందులకెంతయు సిగ్గిలుచున్నాను." ఈ నావింతవర్తనమునకు కినుక జెందకుండనున్నందులకు సంతసించుచున్నాను. మరల కలసికొనినపు డిటులుండను." అని లలితయనెను.

"మరల తప్పక కలసికొనవలయును. మనమీదినమున స్నేహమును ప్రారంభించితిమన్న విషయమును మరువరాదు.

కొంతసేపటికి "స్నేహము స్థిరముగ నుండగలదు గాని సమావేశము మాత్రము హఠాత్తుగ తటస్థింపవచ్చును." అని లలితబలికెను.

"కాని నీవే యజమానురాలివనియు, నిన్నడ్డువార లెవ్వరును లేరనియు బలికితివిగదా!"

"చాల విషయములలో నేను సర్వాధికారమును వహింతును, కాని యీ సమావేశ విషయమున మాత్రము తెలువని తలపుగ జరుగగలదనియంటిని."

"కారణము!"

"ఆవిషయమై నన్ను బలాత్కరింపవలదు. మనము తరుచు సమావేశమగుట దుర్లభమని చెప్పుచున్నాను. అంతటితో విడువుడు"

"నాస్నేహమంత అనుకూలముగ లేదని నేను గ్రహింపవచ్చునా?"

ఆమెనవ్వెను. "అటులు తలంచుటకు ఆధారములేనిదే త్వరతపడరాదు. కను మరచిన సానుభూతిని నావందనములు."

"అటులైన నా మైత్రి నీకసహ్యకరమైనదికాదని నేను సంతసింపవచ్చునా?"

ఆమెముఖమందు కొలదిమార్పు కన్పట్టెను. "నిశ్చయముగ నేనీ సాయంత్రము హృదయమియ్యగల పవిత్రస్నేహితుని బడయగలిగితిని మిత్రమండలి లేనిసమయమున యీమైత్రి పెన్నిధికివలె నున్నది.'' అని లలితబలికెను.

''నీస్నేహితుడను, ముఖ్యస్నేహితుడను, ఆకారణమున నిన్ను తరుచుచూడవలయునని నాహృదయము తహతహ లాడుచుండును. నీకేదైన సహాయము కావలయుననిన నేను సిద్ధముగనుందును.'' అని నేను లలితకు మాటయిచ్చితిని.

''చాలసంతసము మీవాక్యముల నెల్లవేళలందును నేను జ్ఞాపక ముంచుకొనియెదను.

మేము బాటలోనికి వచ్చితిమి. ఆలస్యమైనది. ఇంక త్వరగ యింటికేగవలయును.'' అనుచు లలిత శకటమునకై చూచుచుండెను.

''నీవు వెళ్లుటకు ముందుగా విలాసపత్రము నందుము.'' అనుచు ఒక పత్రముపై పెన్సిల్‌తో దీపపుకాంతిలో నావిలాసమును వ్రాసితిని.

నిశ్శబ్దముగ నన్ను తిలకించుచుండిన వదనమున హటాత్తుగా ఆశ్చర్యకళలు పొడకట్టెను.

''మీచేతిలోనిదేమది? దానిని చూడనిండు" ఆమెయుద్దేశ మేమోయని తలంచుచుండగనే నాచేతిలోని ఆపెన్సిలు నామెతీసికొని దీపపుకాంతిలో దానిని పరిశోధించుచుండెను. ఆమెహృదయము అదరుచుండెను. ''ఆ! ఔను ఇది ఆయనది!''

నే నుపయోగించిన ఆచిన్నిపెన్సిలు నాటిదినము హత్యగావింపబడిన యాతని జేబులనుండి సంగ్రహించినదేయని పాఠకు లెరుగవలయును.

---

ఇంగ్లండుదేశపు స్త్రీలు సిగరెట్లను విరివిగా కాలవడము మామూలైనది. ఇప్పుడు వారి దృష్టి చుట్టలవైపు మరలినది. అందువలన స్త్రీల యుపయోగార్థమని చిన్నచుట్టలు అందముగ తయారుచేయబడుచున్నవి. ఈ యందమగు చుట్టలు నూరు 1-8 75 షిల్లింగుల వెలకు ఇంగ్లాండుదేశములో అమ్ముచున్నారు.

ప్రస్తుతము ఆఫ్ఘనిస్థానపుగద్దె నెక్కియున్న నాదిర్ ఖాన్ అమానుల్లాపట్ల చాల ద్రోహమొనరించియుండెనని నమ్ముచున్న కొన్ని కొండతెగలు అమానుల్లాపట్ల తామొనరించిన తప్పిదమును స్మరించి అందులకు తమవిచారమును వెలిబుచ్చుచు అమానుల్లాఖానుకు నొక యుత్తరమువ్రాసి ఆయనను తిరిగిరమ్మనినటు లొకలేఖ వ్రాసియున్నయట్లు తెలియుచున్నది.

# మహారాజ ఇంద్రవర్మ తామ్రఫలకము

(శ్రీ లక్ష్మీనారాయణ హరిశ్చందన జగద్దేవు రాజాబహద్దరు.)

ఈ ఫలకము 1923-వ సం॥మున మా యెస్టేటులో గ్రామమగు అక్కవరములో నొక కర్షకుని యొద్ద సంగ్రహించితిమి. ఈ అక్కవరము అనే గ్రామమునకు పూర్వము మహమ్మదీయయుగమున 'అగ్బర్‌పూర్' అనుపేరువుండియుండవచ్చును. అచ్చోట యిప్పటికి ఒక కోటయొక్క భగ్నావిశేషములు గానవచ్చుచున్నవి. ఆ భగ్నావిశేషమగు కోట మధ్యమున మాకు ఒక శిలాలిపిదొరికినది. అనంతవర్మ చోడగంగదేవునియొక్క ఒకరాణి విష్ణుమందిరము కట్టించి అఖండజ్యోతిదానమొసంగినట్లు అందు గలదు. ఆ సమయమున మహమ్మదీయులు ప్రబలులగుటచే హిందువులయొక్క కీర్తులను నశింపజేసి హిందూదేవాలయములు కొట్టించి, దానశాసన శిలాలిపులు గొంపోయి తమ కోటలు పేటలు కట్టించుకొని అనుభవించెడివారు. పైని వ్రాయబడిన శిలాలిపియగు ఈ శాసనము ఆ కోటయందు దొరికినది. ఈ దానశాసనమున ౩ తామ్రఫలకములు ఒక రాగి కడియమునందమర్చబడి ఆ కడియము నతుకుచోట కళింగరాజ్యము నేలిన కర్మన్ ఉపాధిధారకులును గంగవంశీయుల రాజలాంఛనముద్రయగు వృషభము గలదు. ఈ ఫలకముయొక్క పొడవు అం. 5-4" వెడల్పు అం. 2-8 గలదు. ఈ దానశాసనము కళింగాధీశులగు గంగవంశీయుడగు దానార్ణవదేవుని పుత్రుడైన మహాబలయింద్రవర్మ సూర్యగ్రహణసమయమున రూపవతి ప్రదేశమునగల తుంగన్న (ప్రస్తుతం యీ తుంగన్న 'తుంగాం' అని పిలువబడుచున్నది) గ్రామములో విద్యుద్దంగతీరమున (యీ విద్యుద్దంగ ప్రస్తుతము కొత్తూరు గడ్డయని పిలువబడుచున్నది.) కొంతభూదార 154 ప్రవర్ధమాన విజయరాజ్యసంవత్సరమున స్కందశర్మకు దానమివ్వబడినది. ఈ దానఫలకము ఆదిత్యభోగకరపుత్రుడగు ఖండచంద్రనిచే వ్రాయబడి, గజాధ్యక్షుడగు ధర్మచంద్రునిపుత్రుడగు శంభుపురోపాధ్యాయునివలన భోధింపబడినది. ఈ దానమివ్వబడిన భూమికి హద్దులు నానావిధములగు చెట్లుపుట్టలుగలవు. (1-వ ఫలకముయొక మొదటిప్రక్క వివరములు రాలేదు. సం॥)

లిపియొక్క పాఠము:—

మొదటి ఫలకముయొక్క రెండవప్రక్క.

౧ ఓం స్వస్తిసర్వర్తు సుఖరమణీయాద్విజయ శ్రీనివాసాత్ కళింగన

౨ గర బాసకాన్ మహేంద్రాచళమళ సిఖర ప్రతిష్ఠిత సచరాచరపు

౩ రోస్సకళభూవన నిర్మాణైక సూత్రధారశ్యభగవతో గోకర్ణ

౪ స్వామి నశ్చరణ కమళయుగళ ప్రణామాదిత్ గతకళికళం

౫ గోంగంగామళకుళ తిలకోనయవినయ సంపాదామాధార స్వామీ

౬ ధారాంపరిస్పందాది గరస్సకళకళింగాది రాజ్యఃప్రవిత్రచతురదుధి

౭ సలిళతరంగ మేఖళావనీతల మళయసాః అనేక సమరద్వితీయ ఫళకాప్రథమపార్శ్వ

(రెండవ ఫలకముయొక్క మొదటిప్రక్క.)

౮ సంఘట్టవిజయజనిత జయశబ్దప్రతాపోపనత సమస్తసామం
౯ తచూడామణి ప్రభామంజరీపుంజరంజిత చరణః పరమ మా
౧౦ హేశ్వరీ మాతాపితృపాదానుధ్యాత శ్రీమద్దానార్ణవసూను శ్రీమన్మహా
౧౧ రాజేంద్రవర్మా రూప్పవతివిషయే తుంగవ్నాగ్రామే సర్వసమవేతాన కుటుం
౧౨ బినశ్యమా జ్ఞాపయత్యస్తి విదిత వస్తుబోయశ్యాస్మిని గ్రామేహాళి
౧౩ స్యభూమి బ్రహ్మదేయదండమానమితా సర్వకరభరైః పరిభృత్యాచం
౧౪ ద్రార్కప్రతిష్ఠాం కృత్వాఅంపఅచ్చి పోదిభట్టారికాయాః పున్యాభివృ
౧౫ ద్ధయే సూర్యోపరాగే సలిలపూర్వకంగరఖోన్న వాస్తవ్యాయకాంది

రెండవ ఫలకముయొక్క రెండవప్రక్క.

౧౬ ల్యశ్యగోత్రాన్ వాజసనేయ సబ్రహ్మచారిణే వేదవేదాంగపారగా
౧౭ యస్కందశర్మణే సంప్రాత్తాతదేవందితక్య స్వకీయాంభూమిభుంజనస్యన
౧౮ కేనచిదాబాధఃకార్యః సీమాలింగాన్యప్యస్య క్షేత్రస్య ప్రదక్షితాక్ర
౧౯ మేణవోర్ధ్వవ్యాని పూర్వేణవిద్యుతీ గంగాదక్షిణేనపురుషచ్ఛా
౨౦ యయా పాషాణపంక్తిః పశ్చిమేణశకరవాటక సీమాంతఃవుత్త
౨౧ రేణాపిసైకవిద్యుతీ గంగాతుంగన తటాకోదకమధ్యే క్షేత్రంకరార్యం
౨౨ దాఃబ్రాహ్మణ పలాన్యాశ్చనిర్గత్య ప్రవిషతియాత్ పచ్యతే భవిష్య
౨౩ త్తశ్చరాజ్ఞాః ప్రజ్ఞాప్రయుతిధర్మాక్రమ విక్రమాణామన్యతమ

మూడవ ఫలకముయొక్క మొదటిప్రక్క.

౨౪ యోగాదవాప్య మహీమనుశాస దిభిరయందానర్మోను పాళనీవోవ్య
౨౫ సగీతాశ్చాత్రశ్లోకాభావంతి॥ బహుభిర్వసుధా దత్తావహిభిశ్చాను
౨౬ పాళితాయస్యయస్య యదాభూమి స్తకదాపళం। స్వదత్తాంపరదత్తాంవా
౨౭ యత్నాద్రక్షజూర్యుష్ఠిర మహామ్మహీమతాంశ్రేష్ఠ దానాశ్ఛ్రేయోను
౨౮ పాలనం॥ షష్టివర్షసహస్రాణి స్వర్గేతిష్ఠతిభూమిదః ఆ
౨౯ క్షేప్తాచానుమంతాచ తాన్యేహసరకేవసేదితి ఆజ్ఞామహామహత్త
౩౦ రహరిశర్మ్మప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సర ౧౫౪ లిఖిత
౩౧ మిరంశాసనం హస్త్యధ్యక్ష ధర్మచంద్ర సూనునాసర్వాధి కృతేనశంబపురో

(మూడవ ఫలకముయొక్క రెండవప్రక్క.)

౩౨ పాధ్యాయేన్ తీక్కర్ణమాదిత్య భోగకసూనునా ఖండిచంద్రేణేతి॥

# జీవితాదర్శములు

శ్రీ జమ్మి శేషగిరిరావు, బి.ఎ., ఎల్.టి.

మొన్నటి వైకుంఠ ఏకాదశినాడు మాయూరి గోపాలస్వామి ఆలయంలో హరికథ చెప్పించారు. ఎవరో యీ ప్రాంతములవారే హరిదాసుగారు, చాలా చిన్న వయస్సు. ముప్ఫయి యేళ్ళుంటాయి. మనోహరంగాపాడుతూ నాలుగు గంటలసేపు హరికథాకాలక్షేపం చేశారు.

కథ ఎనిమిదిగంటలకి ఆరంభించారు. నేను నా స్నేహితులతోకూడా ఆలయంలోకి వెళ్లేటప్పటికి కథ మొదలు అయింది. అయోధ్యవర్ణనలు అయినాయి.

స్నేహితులము నలుగురముం ఒకేచోటు కూర్చున్నాము. అదివరకే ఆలయంలోకివచ్చియున్న నా స్నేహితుడు యింకొకడు నాతో నిమ్మళంగా "ఏమండీ, మీచావడిలో సైకిలు పెట్టాను. జాగ్రత్తగా ఉంటుందా" అని నన్ను ప్రశ్నించాడు. "ఆ! మరేమీ ఫరవాలేదు" అన్నానే కాని ఆ చుట్టుప్రక్కల వాళ్ళెవరేనా విన్నారేమో! ఒకవేళ వీధితలుపులు తీసేవున్నాయి కనక ఆ సైకిలు నెవరేనా తస్కరిస్తారేమో! అప్పుడు నేను యిచ్చిన అభయహస్తం వృధా అవుతుందేమోనని ఇత్యాది ఆలోచనలతో హరిదాసుగారు చేప్పే మాటలు వినిపించుకోవడంలేదు.

అప్పటికి మంధరకు శ్రీరాముని పట్టాభిషేకము సంగతి తెలిసి కైకను దుర్బోధచేయడానికి బయలుదేరింది. కైక మొదలు శ్రీరామునియందుండే వాత్సల్యముచేత ఎంతయినా మాతృసమానకదండీ మరి మంధరమాటలు చెవిని పెట్టలేదు.

ఇంతట్లో నాకొక వూహతోచింది. పోనీ యింటికిపోయి సైకిలు జాగ్రత్తపెట్టి వస్తేనో! వెంటనే లేచాను. దగ్గరగనే మాయిల్లు వుండడంచేత ఎలెక్ట్రిక్‌దీపము సహాయంతో ఎల్లాగయితేనేం సైకిలు లోపల భద్రపరిచాను. ఇక మనస్సుకుదుట పడింది. సమాధానంతో వెంటనే కోవెలలోకి వెళ్లాను.

* * *

అక్కడ మంధర ఎల్లాగయితేనేం కైకను వశపర్చుకున్నది. దశరథుడు పూర్వం ఆమెకుయిచ్చిన వరాలను జ్ఞాపకం చేసింది. దశరథుడు వచ్చాడు కైక మందిరానికి. అడిగింది కైక వరం—మొదటిది—రాముని అరణ్యానికి పంపుమని పద్ధానుగేళ్ళు. మళ్ళీ అడిగిందివరం—రెండవది— భరతుడికి పట్టాభిషేకం చెయ్యమని.

ఈ మాట వినేసరికి నాకు ఆలోచనలు కలిగాయి. పద్ధానుగేళ్ళు ఎందుచేత? ఏ నాలుగేళ్ళో అనరాదా! భారతంలోకూడా పాండవులు పద్ధానుగేళ్ళు అరణ్యవాసం చేశారనివుంది. అక్కడ కౌరవులకోరికవలన అల్లా జరిగింది. రామాయణంలో రాముడు పద్ధానుగేళ్ళు అరణ్యవాసం చెయ్యాలి సొచ్చింది. ఇక్కడ కైకకోరికవలన ఇల్లా జరిగింది. ఎంచేత! మన పూర్వులుకూడా న్యాయశాస్త్రం బాగా చదివినవాళ్లే కాబోలునని నాకు తోచింది.

ఏదైనా ఆస్తి ఎవరికైనా పన్నెండేళ్ళకుపైగా నిరాఘాటంగా అనుభవంవుంటే సదరు ఆస్తిలో వారికిలేనిహక్కు కలుగుతుంది. అసలు హక్కు

దారుడికి హక్కు నశిస్తుంది. ఒక వేళ శ్రీరాముడు అడవికి పోతే అక్కడ పద్నాలుగేళ్ళుండేసరికి అయోధ్యరాజ్యంలో అతనికివున్న హక్కు నశిస్తుంది, భరతుడికి హక్కు కలుగుతుంది. మరొకటి అరణ్యంలో రాముడు పద్నాలుగేళ్ళు ఉంటే రాక్షసులతో యుద్ధాలు చెయ్యడంలో—ఏమో జయాపజయాలు ఎట్లావుంటాయో—ఒక వేళ భరతుడికి గద్దెకలగదేమో శ్రీరాముడు తిరిగి రాకపోతేను కృత్రిమస్వభావులకు ఆలోచనలకు కొదువా? ఇట్లాంటి ఆలోచనలేవో కైకయొక్క ఏజెంటు మంథరకు న్యాయశాస్త్రవేత్తలు సలహాలు చెప్పివుండాలి లేకపోతే పద్నాలుగేళ్ళు అడవికి పంపుమని ఎందుకు అడుగుతుంది?

* * *

ఇక అసలు కథలోకి వత్తాము. శ్రీరాముడు ఈ వరాలు రెండింటిని విన్నాడు. మొదటిదానికంటె రెండవది మరీ సంతోషంగా ఉంది. అతనికి తన తర్వాత తనంతటి తమ్ముడు రాజవుతాడంటే సంతోషము కదూ మరి! రెండోది తండ్రి ఆజ్ఞ పరిపాలనంవల్ల తాను తన తమ్ముడికి రాజ్యానికి రావడముకు సాయపడ్డాడంటే ఇంక తనకు కావలసినదేమిటి?

కైక దశరథుని వేపుచూస్తోంది. దశరథుడు కొయ్యబొమ్మలాగున్నాడు. ఏమి చెప్పడానికీ నోరురాలేదు. మిగలా తాను వరాలు యిస్తాను కోరుమన్నాడు. మరోలా అనడానికి అతనికి మాత్రం స్వాతంత్ర్యం ఎక్కడిది? అవయినా ఇది వరలో తానిచ్చినవే, ఏ సమయంలోనయినా కోరుకోడానికి యిప్పుడు కోరుకోవడమేగాని మరేమీ లేదు. సందిగ్ధసమయం వచ్చింది దశరథునకు;- కైకవరాలుప్రకారం జరిగించకపోతే కైకఅమాంతంగా చచ్చిపోతుంది; తనమాట బోటిపోతుంది; ప్రజలంతా తన్ను ఏవగించుకొంటారు.

పోనీ ఆ ప్రకారం జరిగిస్తే, తన ముద్దుల రామచంద్రుడు—ఎవనిపైనైతే తన ఆశలన్నీ పెట్టుకొని తానువున్నాడో అట్టి శ్రీరామచంద్రుడు—అడవికెళ్ళాలి. ఏం చేస్తాడు దశరథుడు.

తండ్రియొక్క సంసిగ్ధావస్థ చూచాడు శ్రీరాముడు ఇదే సమయమని చెప్పాడు సలహా.

* * *

ఈ సలహాను రామనాథశాస్త్రిగారి మాటల్లో కడు రమ్యంగా గానంచేసినారు హరిదాసుగారు ఈ విధంగా:

"స్థిరమైన నడవడి జనులకందరకువలయు
నే రాజ్యచాపల్యమునను తండ్రిమాటలు
నిరసింప లోకులు పరిహసింపరె?
రామువంటికొడుకు సీతవంటిభార్య
భరత సౌమిత్రులవంటి తమ్ములు
వసుధయెందును లేరులేరంచు
ముందుయుగముల పురుషులు తలలూపవలదె?
కష్టసుఖములు మనకు శాశ్వతములె?
పదునాలుగేడులుదాట నే తిరిగిరానె?
ధరను పాలింపనె; అంతదనుక
దయను నీవు పాలింపవలదె తండ్రీ!"

ఆహా! ఏమి హాయి ఆగానము! హరిదాసుగారు యీ పాటలు పాడుతూంటే అదివరలో గోలగా వున్న ఆలయంలోని సమూహం అంతా నిశ్శబ్దం అయింది. నామట్టుకు నాకు వొడలు పులకరించింది. ఆహా! ఏమి శ్రీరామచంద్రుని న్యాయబుద్ధి! ధర్మశీలత?

* * *

పాదుకాపట్టాభిషేకమువలన మనము నేర్చుకొనవలసిన ముఖ్యమైన నీతులు యిందిమిడియున్నవి. సూర్యవంశములో, అందులో దశరథుడు, శ్రీరామునితండ్రి, ఆడితప్పటా? శ్రీరాముడు ఒప్పుకొంటాడా? "నాయనా, స్థిరమైన నడవడి జన్ము

కందరకువలయు'' అన్నాడు శ్రీరాముడు. "ఒక్కనీకూ నాకే గాదు జనులకందరకూ కావాలి, మనము జనులకాదర్శప్రాయంగా వుండాలి, రాజచాపల్యమునను నేను తండ్రిమాటలు నిరసింప (అనగా తండ్రి ఆజ్ఞను జవదాటితే) లోకులు పరిహసింపరూ! కనుక నేను తండ్రిమాటప్రకారమే జరిగిస్తాను, తప్పకుండా అడవికి వెడతాను. వెడితే ప్రజలు నన్ను చూచి ఏమనుకుంటారు? శ్రీరాముడు వంటి ఆజ్ఞాపరిపాలకుడగు తనయుడు వుండాలంటారు.

"సీత మహాసాధ్వి పతిని అనుగమిస్తుంది. అటువంటి పతివ్రతయైన భార్య అందరికీ కావాలి అంటారు. భరత సౌమిత్రులవంటి తమ్ములువుండాలి అంటారు. ఇటువంటి తమ్ములుండాలి అన్నాడు శ్రీరాముడు.

"మమ్ములనుజూచి యికముందు యుగముల పురుషులు ప్రవర్తించుకోవద్దా?'' అన్నాడు శ్రీరాముడు. ఇట్టి ఆదర్శమును ఎంతమంది ఆచరణలో పెడుతున్నారో చదువరు లూహించుకోండి! శ్రీరాముని ఆదర్శంగా పెట్టుకొని మనము పని చెయ్యాలి. మేలుచేకూరుతుంది.

* * *

శ్రీరాముడు చెప్పినమాటలువిని సరే అన్నాడో లేదో దశరథుడు ముందు నాటకం అంతా సూత్రధారుడికి మళ్లేనడిపింది మంథరాబోధితయగు కైక. నారచీరలిప్పించింది శ్రీరామునకూ సీతకూ. సీతాలక్ష్మణసమేతుడై శ్రీరాముడు అడవికి వేంచేశాడు. ప్రజలు చాలా దుఃఖించారు.

గుహుడు కనబడ్డాడు గంగానదివద్ద. ఏమిభక్తి ఏమిభక్తి గుహునిది? శ్రీరామునికి పళ్ళూ కాయలూ తెచ్చి యిచ్చాడు. గంగదాటించమంటే అన్నాడుగదా, గుహుడు "శ్రీరామచంద్రప్రభో! నేను ఒక్కమాట చెబుతాను వినండి అల్లాచేస్తే నదిని దాటిస్తాను'' "ఏమిట"ని శ్రీరాముడడిగినాడు.

* * *

ఎప్పుడూ ఆయనకి 'ఆజ్ఞా'పాలనమే. తండ్రి కానీ, భక్తుడుకానీ ఆజ్ఞ, (అదే భక్తుడిదయితే కోరిక అనండి), యిస్తే పాలించడమేగా ఆయన వంతు! రామదాసు బంధికానాలోవుంటే పైకపు సంచులు మొయ్యలేదూ శ్రీరాముడు? భక్తునిపని అంటే మామాట 'నౌఖరు'వలె పనిచేస్తాడు శ్రీరాముడు. తులశీదాసు శ్రీరాముణ్ణి చూడాలని హనుమంతునితో చెప్పగా హనుమంతుడు వచ్చి శ్రీరామునికోరినాడు. అప్పుడు తులసీదాసుకు దర్శనమిచ్చాడు. శ్రీరాముడు ఇటువంటి ఆజ్ఞలను (లేక కోరికలను) పాలించడమేగా శ్రీరాముని ప్రవర్తనమునందలి ముఖ్యగుణము.

* * *

గుహుడన్నాడుకదా "అయ్యా! మీపాద రేణువులుపడితేనే ఒకరాయి స్త్రీ అయిందట! యిప్పుడు నా పడవకేమాత్రం మీకాలు తగిలినా యీ పడవ స్త్రీ అయిందంటే నాకు భరింపశక్యంకాదు. మహాప్రభో! కనక నేను మీపాదాలు ధూళిపోయేటట్టు కడుగుతాను. నావళ్ళో కూచోబెట్టుకుంటాను. మీరు కదలకూడదు. మరిచిపోయి అయినా మీరు పాదంపెట్టకండి నాపడవమీద.''

శ్రీరాముడు చిరునవ్వుతో ఒప్పుకున్నాడు దీనికి. గుహుడు అతనిపాదములు కడిగి ఆ జలమునెత్తిసై చల్లుకొని శ్రీరాముని తన వళ్ళోనే కూచోబెట్టుకొని (చిన్నబాలుణ్ణివలె) పడవనడిపి గంగానది దాటించాడు. ఆహా! గుహుడెంతటి భక్తుడు! ఎంతటి అదృష్టవంతుడు!

కనుకనే "శ్రీరామా! జయరామా'' అనే పాటలో అన్నాడుగదా త్యాగరాజు:

"శ్రీరామచరణములు కడుగగ మును గుహుడు తపమేమిచేసెనో తెలియా!'' అని.

తర్వాత సీతాలక్ష్మణసమేతుడై శ్రీరాముడు అరణ్యం చేరినాడు. కొన్ని నాళ్ళకి అయోధ్యచేరి భరతుడు కైకపై కోపపడ్డాడు. అందరినీ లేవనెత్తినాడు; చేరినాడు శ్రీరామచంద్ర ప్రభువువద్దకు; శ్రీరాముని తిరిగి రమ్మన్నాడు రాజ్యంచెయ్యడాని మళ్ళీ "స్థిరమైన నడవడి జనులకందరికి వలయు" అని అందుకున్నాడు శ్రీరాముడు "కష్టసుఖములు మనకు శాశ్వతములె? పదునాలుగేడులుదాటనే తిరిగిరానె? అంతదనుక ధరను నీవు పాలింపవలదె? తండ్రీ!!!" అని భరతునితో చెప్పిపోయాడు. ఆఖరుకు పాదుకలైనా యిమ్మని భరతుడుకోరగా యిచ్చాడు పాదుకలు. అప్పుడు పాదుకాపట్టాభిషేకం అయింది.

కథ రసవంతంగా ఉంది. మంగళంతోటిన్నీ ప్రసాదములతోటిన్నీ హరికథ పూర్తి అయింది. ఇంత మనోహరంగా కథను ఎవ్వరూ చెప్పలేదని విన్నవాళ్ళలో దాసుగారికి దగ్గరగా కూచున్న వాళ్ళంకొందరము అన్నాము.

* * *

శ్రీరాముని నడవడిని జీవితాదర్శముగా ఉంచుకొని భక్తిపరులగు చదువరులు స్థిరచిత్తులగుదురుగాక.

## ఆ నాతి

శ్రీసూరి వేంకటసుబ్రహ్మణ్యం, బి.ఏ.

నదీనీరవ గానముల్ వలె
నలరుచుండును నాతిపలుకు
పర్వరాత్రుల జ్యోత్స్నవోలె
ఆ పలుకుగూర్చును ముదము నాకూ.

ఫుల్లకుసుమిత గంధమున్ వలె
ఉల్లాసమిచ్చును హృదయమునకు
పూర్వపుణ్యపు ఫలమురీతి
అపూర్వముగనుండును ఆమె నాకు.

నమ్రవదనయై నాదు చెంగటను
నాతినడువగా నలరుచుండును
ముక్తికాంతాముగ్ధమూర్తిని
ముంజేతినుంచిన యట్టులన్

నాజీవఫలమగు, రాజీవనయనతో
నాజీవయాత్రోక, నాకస్వప్నము.

# వేదాంత రహస్యములు.

## శ్రీ రామకృష్ణపరమహంస
## ప్రహ్లాదనాటకము సందర్శనము.

:(o):

1884-వ సం॥ డిసంబరునెల 14-వ తేదిన శ్రీ రామకృష్ణపరమహంసదేవులు, కలకత్తా పట్టణములో గిరీశచంద్రగారిచే స్థాపింపబడిన స్టారు థియేటరునకు గిరీశచంద్రుని పిలుపున తన యంతరంగ శిష్యులగు మహేంద్రనాథ్ (యమ్) బలరామ (బలరామ్) నారాయణ్ (వివేకానంద స్వామి) వారితో ప్రహ్లాదనాటకమును జూడ బోయిరి. ఆ నాటకశాల కలకత్తాపట్టణమందున్న బీడన్ వీధియందుండెను.

శ్రీ గురుమహారాజు గారును వారి శిష్యులను థియేటరునందున యుత్తరదిశగానున్న వొక పెద్ద పెట్టెపై గూర్చుండిరి. అప్పుడు నాటకభవనమునందు జనులు సమృద్ధిగా నిండుకొనియుండిరి. తెర యింకను లేవదీయలేదు. ఈ సమయమున మహానాటకాగ్రేసులగు గిరీశచంద్రఘోష్ గారు శ్రీ గురుమహారాజ్ గారితో గొంతసేపు సంభాషించిరి. శ్రీ రామకృష్ణదేవులు చిరునవ్వు నవ్వుచు గిరీశచంద్రునిజూచి "నీవు మంచివిషయకమగు నాటకములను వ్రాసినావు" అనిరి.

గిరి:—వాటిని జక్కగా జీర్ణమునుజేసికొనుటకు మరినాకు యీజన్మముచాలదు మహాత్మా! నేను వూరికే వ్రాసినాను.

శ్రీరామ:—"లేదు—నీవు దీని నెల్లను జక్కగా జీర్ణించుకొనినాడవు. ఒకని హృదయమునందు భక్తునిగాక మరి యిట్టి భక్తిరసపూరితములగు యూహలు బుట్టవని ఆనాడు నేజెప్పలేదా" యిట్టిహంశములనొకడు జక్కగా జీర్ణించుకోవలెను. ఒకనాడు నేను కేశవచంద్రసేనుడు ప్రదర్శించుచున్న "నవబృందావన్" అను నాటకప్రదర్శనమునకు జూడబోయియుంటిని. అచ్చట ఒక డిప్యూటీ మేజస్ట్రేటును నెలకు 800 రూపాయిల దెచ్చెడి జీతగానిని జూచితిని. ఆయన మహాగొప్పపండితోత్తముడని నాకు జెప్పినారు. అయితే ఆయన తన కుమారుని ప్రేమలో పూర్తిగా మునిగియుండెను. తన కుమారునకు తగిన (ప్రదేశమున గూర్చుండబెట్టి మరి నాటకమును జక్కగా జూపవలెనని ఆయన చాలా గంద్రగోళము బడుచుండెను. అప్పుడచ్చట శ్రీ భగవత్ చర్చ జరుగుచుండెనుగాని మరి యా మహానుభావుడించుకైనను యటువైపునకు దిరిగిచూడలేదు. మరి తన అవస్థయందే తాను దేలుచు మునుగుచు మరి లెక్కలేనిమాటలు ప్రశ్నలు తన కుమారుడడుగుచుండగ వానికి సమాధానములను జెప్పుచు కాలమును గడపెను; గాని యించుకైనను ఇటు

ప్రక్కకు త్రొంగిచూడలేదు. అట్టివారు పుస్తకములను మాత్రమునకే జదివిరిగాని వాటినిని జక్కగా జీర్ణించుకొనలేదు.

గిరి:— మరి నేను యీ నాటకవ్యాపారముల నన్నింటిని పూర్తిగా మానివేయవలెనని దలంచుచున్నాను మహాత్మా.

శ్రీరామ:— వలదు వలదు: అది అలాగున నుండనిమ్ము. ఇట్టివి మనుష్యులకు అనేక విషయములను బోధించును. నాటకము ప్రారంభమాయెను. ప్రహ్లాదుడు చదువునకై బడికిబోవుచుండెను. అప్పుడు వానినిజూచి శ్రీ గురుమహారాజు గారు మిక్కిలి ప్రేమతో వాని పేరును బలుకుచు సమాధిలోనికిబోయిరి.

మరియొక తెరయందున శ్రీహరిభక్తుడగు ప్రహ్లాదుని జంపుటకై మదపుటేనుగుల గాళ్ల క్రిందను బడవైచునప్పుడు శ్రీ గురుమహారాజు గారు కన్నీరు యేడ్వసాగిరి. మరియు ప్రహ్లాదుని జంపుటకై అగ్నిజ్వాలలందు బడద్రోయుచున్నప్పుడును గూడా గురుమహారాజు గారు యేడ్చిరి.

శ్రీ భగవంతుండు శ్రీ లక్ష్మీదేవితో వైకుంఠములో గూర్చుండి, మరి తన ప్రియభక్తుడగు ప్రహ్లాదుని అపదలెల్లను జూచుచు మరి గాపాడుచుండిన సర్వేశ్వరపాత్రను ధరించినట్టి నటకుని వైపున జూచుచు తిరుగా గురుమహారాజు గారు సమాధిలోనికిబోయిరి.

---

# ఔవై.

## శ్రీ శే. కృష్ణస్వామిశర్మ.

నేటికి 27 శతాబ్దములకు బూర్వము సరస్వతి యవతారముగ భావింపబడిన ద్రవిడ మహాకవయిత్రి 'ఔవై' అను నామె జన్మించియుండెను. ఈమెతోబుట్టువులు ఏడ్గురు. వీరందఱు దైవాంశసంభూతులని వీరి చరిత్రములు చాటుచున్నవి. ప్రథమమున ఔవై చరితమును వివరించెదము.

చోళదేశమున నొకానొకపుడు అగస్త్యపౌత్రుడగు భగవనను నాతడు సకలశాస్త్రములను చక్కగ నేర్చి ఖ్యాతిబడసియుండెను. ఇతడు మహాతపస్వియు, విఖ్యాత పండితుడగుటచే నాకాలమున చక్కని పూజలనందుచుండెను. ఇటులుండ పుణ్యస్థలముల దర్శించు నుద్దేశముతో స్వదేశమును వదలి వచ్చుచుండగా, మధ్య నొక సత్రమున విడిసి భగవత్పూజల నెరవేర్చుచుండగా నక్కడి కొక బాలికవచ్చుట తటస్థించెను. ఆమెనుచూచి భగవన్ మిక్కిలి కోపముతో "నీ వెవ తెవు. ఇక్కడి కెందుకువచ్చితివి. నిన్ను జూచిన నీచస్త్రీవలె కనబడుచున్నావు. తక్షణము వెడలిపొమ్ము" తన చేతనుండిన మృత్పాత్రను నామెపై విసరెను. అది యా బాలికతలకుదాలి రక్తము కారుచుండగ నామె యేడ్చుచు వెడలిపోయెను.

అనంతరము భగవన్ మరల స్నానము చేసి భుజించి అచ్చోటు వాసిచనెను. కొంతకాలమునకు కాశీక్షేత్రమును జేరి గంగనుగ్రుంకి ప్రయాగమున్నగు పుణ్యక్షేత్రములదర్శించి గంగకావిళ్లతో బయలుదేరెను. కొంత కాలమునకు బాలికను కొట్టినసత్రమునకు వచ్చిచేరెను.

ఆ సత్రమునకు సమీపమునగల 'ఉరయూ' రను గ్రామమునగల గ్రామపెద్దయగు మాలవాడు తనకుదొరకిన స్త్రీ శిశువును రక్షించుచుండెను. దైవఘటనచే నాయూరిలోని మాలలందరు అప

దసులోనై నశించిరి. శిశువుమాత్ర మప్పటికి పదేండ్ల బాలికయై ఆపదసులోనుగాక తప్పించుకొనెను. నిరాదరముతోనున్న యా బాలికను ప్రక్కగ్రామమునగల "మేలూరహారం నీతియయ్యగారు" అప్పటినుండియు సంరక్షించుచుండిరి. ఈమెయే ఇదివరకు భగవన్ వలన బాధింపబడినది. ఈమె యిపుడు యౌవనవతియై మహాలక్ష్మివంటి రూపసంపన్నయై తన స్నేహితురాండ్రతో నాసత్రమునకు దరుదెంచెను. భగవను ఆమెను చూచి మోహితుడయ్యెను. ఆ సత్రమున కధిపతియగు నీతియయ్య దాని నెరిగి నాకుమరితయగు నీ బాలికను పరిణయమాడి యిక్కడనుండుమని ప్రార్థించెను. అందుకతడు రామేశ్వరయాత్రను ముగించి యటులే చేయుదునని యొప్పుకొని వెడలెను.

నీతియయ్య వివాహప్రయత్నమును చేయ మొదలిడెను. భగవన్ యాత్రను ముగించుకొని సత్రమునకువచ్చి చేరెను. వివాహమును జరిగి మంగళస్నానమునాడు భార్యకు తలంటుచుండగా ఇదివరకు తాను కొట్టినందువలన కలిగిన గురుతుకనబడెను. అపుడు సందేహించి పూర్వోత్తరములు విచారించి దుఃఖితుడై "నీవు ఆదిదాసవుగాదా" అనుచు పారిపోయెను. అప్పటినుండి యామెకు ఆదియనియే పేరయ్యెను.

తననువదలి పారిపోయిన భర్తను వెంబడించి ఆదియు పరుగిడుచుండెను. సాయంకాలమగునప్పటికి ఇర్వురు నొక మండపమును చేరుకొనిరి. అపుడు ఆది "మన యిర్వురికిని సంబంధమును భగవంతుడు కల్పించినాడు. అటులుండ నన్నువదలి పారిపోవుట విద్వాంసులకుదగునా? మీరు నన్ను వదలినచో నాజీవితము వ్యర్థముగాదా! అటులైన నేను మీసమక్షముననే ప్రాణత్యాగము చేసికొనెదను. అది సమ్మతమా" యని ఖండితముగ ప్రశ్నించెను. అపుడావాక్యము లాయనకు ధర్మమనియె పొడగట్టెను. అపుడు భగవన్ "సతీ! నాయెడ నీకు భక్తిప్రేమలుగలదేని నాయాజ్ఞలను జవదాటరాదు. అదేమందువేని నీకు కలుగుబిడ్డలను ప్రసవించినస్థలముననే వదలి నాతోవచ్చుటకు సమ్మతింతువేని నీతోగూడి జీవితమును గడపుటకు సమ్మతింతు"నన నందుకామె సమ్మతించెను. ఆ రాత్రియే యాదంపతులు సుఖించిరి.

ఆదే గర్భమునిలిచి పదవమాసమునకు సంచారముచేయుచుండగ నొక మండపమున స్త్రీశిశువు జన్మించెను. అపుడు తల్లియైన ఆది శిశువును ఎటుల వీడిచనుటయని విచారించుచుండగ ఆమె కీవాక్యములు తట్టెను.

"ఇట్టముడ నెన్ తలై యికిన్నబడి ఎన్రెన్రుదివిట్ట శివనుం శెత్తువిట్టాదో,—ముట్టముట్టప్పంజమే యానాలుం భారమవనుక్కన్నాయ్ నెంజమే యంజాదెనీ"

"పరమశివుడు చావలేదు. నాతలవ్రాసిన వ్రాతను పరిపాలించుటకతడు బ్రదికియేయున్నాడు. ఎంతకఠినమైనకరవు సంభవించినను భారము వానికేగాని నీకేలచింత. నీవేమీ చింతపడకు" అపుడాది నిర్విచారముగ భర్తతో వెడలిపోయెను.

పిదప నా శిశువును సమీపమునగల మాలపల్లెలో నొకడు పోషించుచుండెను. స్వభావముగ నామె కన్నివిద్యలుపట్టువడెను. ప్రపంచోపకారముగ నామె గణపతిస్తుతిని ప్రత్యేకముగ రచించి పిదప ఆత్తిచ్చూడి, కొండ్రైవేదంన్, మూదురై, నన్నూర్కొవై, పందనందాది, అరుంతమిళ్మాలై దర్శనప్పత్తు మున్నగు ఉద్గ్రంథముల రచించెను. ఈయమ జీవితాంతమువరకు బ్రహ్మచర్యమునే యవలంబించియుండినటుల తెలియుచున్నది. ఈమె మఱియు ననేకచాటుపద్యముల జెప్పియుండెను.

# "సినిమాసమాచార్"

సినిమా పరిశ్రమలో పాటుపడుతూవున్న ఆంధ్రులున్నప్పటికీ ఆంధ్రదేశంలో సినిమా పరిశ్రమలేదు. శ్రీ మోతేనారాయణరావు జమీందారుగారు యీ పరిశ్రమవిషయమై కొంత కృషిచేసినప్పటికీ దాన్ని సొంతంగా చూడకుండా మధ్యలోనే వదలేశారు, అంతటితో అఖరు.

***

మదరాసులోవున్న ఫిలిముకంపెనీలలో కొందరు ఆంధ్రులున్నారు; కాని అంతనిపుణతను యింతవరకు ప్రదర్శించలేదు. మదరాసు కంపెనీలే కళావిషయాన్ని చాలా వెనుకబడివున్న సమయాన్ని యింకనటులు యేలావుంటారో చెప్పవలసిన అవసరంలేదు.

***

ఇండియాలో— ముఖ్యంగా బొంబాయి, కొల్హాపురము, కలకత్తా, రంగూను నగరాలలో యీ పరిశ్రమలు కొంతవరకు బాగా సాగింపబడుతూ వున్నాయి. ఈ మధ్యనే మదరాసు, బెంగుళూరు నగరాలలో కూడా యీ పరిశ్రమ ప్రారంభించబడిందికాని కళలో బాల్యావస్థ నువీడలేదు.

***

బొంబాయిలో ఇంపీరియల్ ఫిలిమ్‌కంపెనీవారు టాకీస్ (మాటలాడే సినిమాలు) తయారుచేస్తూ వున్నారు. త్వరలోనే ఆ ఫిలిములు మదరాసులో ప్రదర్శింపబడతాయి.

***

ప్రస్తుతం ఇండియాలోగల సినిమా నాయిక పాత్రధరులలో యెవరు ఎక్కువ ప్రతిభగలవారన్న విషయం తెలుసుకోవాలని అనేక ప్రయత్నాలు జరిగాయి. ఆ సమయంలో సులోచన ప్రథమమనీ, గోహర్ రెండవది అనీ, సీతాదేవి మూడవది అనీ వోట్లువచ్చాయి.

***

సులోచన యేపాత్రనైనా సరే చాలావరకు సమర్థిస్తుంది. ఆమె ఆంగ్లోయిండియన్ స్త్రీ అవడముచేత సినిమారంగంలో నిర్భయంగా వర్తిస్తుంది.

హిందూ స్త్రీగాని మహమ్మదీయవనితగాని అలాగు వర్తింపలేదు. గోహరుకన్య పాతివ్రత్యాన్ని ప్రదర్శించమంటే ఆ సంబంధమైన కళ అంతా ఆమెవద్దనేవున్నట్టు ప్రదర్శిస్తుంది. అందువల్ల గోహరు ప్రస్తుతం సినిమా ప్రపంచంలో ఇందకు ప్రత్యేకతను సంపాదించుకున్నది.

***

జపానుదేశంలో ఫిలిములలో ముద్దులు పనికిరావు. ముద్దులకు ప్రాధాన్యతయిచ్చే ఫిలిములు ఆదేశంలో చూపించడానికి ప్రభుత్వం అనుమతి యివ్వదు.

***

సినిమాలో ముద్దులు పెట్టుకొనరు కాబట్టి ఛార్లీఛాప్లిన్, మేరీఫిక్‌ఫోర్డులు పొగడదగివున్నారని బెర్నార్డుషా చెప్పాడు ఒకవిందుసమయంలో.

హారాల్డు లాయడ్ ఫిలిము ప్రదర్శిస్తే నవ్వు యెక్కువ వుండడమేకాక ప్రదర్శకులకు డబ్బు కూడా యెక్కువ వస్తుంది. కాని అందువల్ల లోకం నేర్చుకోనేది యేమిన్నిలేదు. ఛార్లీఛాప్లిన్

హాస్యంలో వేదాంతము, ప్రపంచంలో మరుగున వున్న సత్యము యిమిడివున్నాయి. అందువల్ల నే ఛార్లీ ఛాప్లినునకు అగ్రస్థానం యివ్వబడింది.

***

మదరాసు జనరల్ పిక్చర్ కార్పొరేషన్ వారు ఒక టూరింగ్ టాకీ యంత్రాన్ని తెప్పిస్తున్నారు. ఈ యంత్రమే స్వయంగా విద్యుచ్ఛక్తిని తయారుచేసి టాకీస్ ప్రదర్శించడానికి తగిన అవకాశాలను కలిగిస్తుంది. ఒక పూటలో యే యంత్రాన్ని యే ప్రదర్శనశాలలోనన్నా అమర్చవచ్చును. యింకముందు మదరాసు రాజధానిలోని అన్ని నగరవాసులున్ను అప్పుడప్పుడు టాకీసినిమాలను చూస్తూవుండవచ్చును.

***

కలకత్తా మదన్ థియేటర్సు కంపెనీవారు టాకీ సినిమాఫిలిములను తయారుచేయడానికి కావలసిన యంత్రసామగ్రిని తీసుకురాడానికని ఒక ప్రత్యేకోద్యోగిని అమెరికా పంపించినట్లు తెలుస్తుంది.

***

బ్రిటిషు ఫిలిము పరిశ్రమ యింకా అంతటి విఖ్యాతస్థానానికి రానికారణంచేతను అవి అమెరికా ఫిలిములంత బాగావుండని కారణంచేతను వాటిని తెప్పించేవాళ్లు ఇండియాలో కనబడరు. అందువల్ల వాటికి ప్రచారం కలిగించడానికని British Empire Films అన్న పేరుతో వొక ఉద్యమం లేవనెత్తి సాగిస్తున్నారు. ఇంగ్లాండులో 500 సినిమా ప్రదర్శనశాలలును, బ్రిటిషు రాజ్యములోని యితర భాగాలలో 5,000 ల సినిమా ప్రదర్శనశాలలును నిర్మించడానికని యీ ఫిలిమ్‌బోర్డువారు 1,50,000 ల పౌనులు పెట్టుబడితో ప్రత్యేకప్రయత్నాలు ప్రారంభించారు.

***

టాకీఫిలిములు తయారుజేసే అమెరికాకంపెనీలు ఆ పరిశ్రమములో 400,000,000 డాలర్లు పెట్టుబడి క్రింద వినియోగించినట్లు తెలుస్తున్నది.

***

ఆదివారములందు సినిమా ప్రదర్శనము లుండరాదను నియమమున్నది. గడచిన క్రిస్టమస్ ఆదివారమునాడు సినిమా ప్రదర్శనములను సాగించినందుకుగాను లండను నగరములో 4 సినిమా యజమానులమీద కేసు సాగుచున్నది.

***

కొల్హాపురములోని ప్రభాత ఫిలిమ్‌కంపెనీవారు తయారుచేసిన "స్వరాజ్యతోరణము" లేక "స్వతంత్రధ్వజపతాక" అను శీర్షికగల ఫిలిము ఢిల్లీ రాష్ట్రములో చూపబడగూడదని పోలీసు కమీషనరు ప్రచురించెను.

***

"How he lied to her husband" అనే శీర్షికగల టాకీఫిలిము బెర్నార్డుషా యజమాన్యముక్రింద తయారుచేయబడింది.

---

ఫ్రాంసుదేశములో జననసంఖ్య తగ్గినట్టులు ప్రచురింపబడినది. ఇదివరకునకన్న గత వత్సరము 16,775 మంది బిడ్డలు తక్కువ జన్మించిరి.

***

లండను నగరములోని రహదారులందు నిలచి అపాయములు జరుగకుండచూచుటకుగాను 1,800 ల మంది పోలీసు లవసరమని తెలియుచున్నది.

మద్యపానము నాధారముగాగొని మానవుల కనేక ఘాతుకరోగములు వచ్చుచున్నవని ప్రకటింపబడినది.

***

లండను జంతుప్రదర్శనశాలలోని జంతువుల విలువ 38 వేల పౌనులున్నయట్లు అంచనా వేయబడినది.

# వేణుగానస్మరణ

స్వర్గీయ శ్రీ బి. టి. కృష్ణమాచార్యులు.

ఎచ్చోటసింధువు విచ్చలవిడిఁబాఱి
విరజ వైష్ణవిపేర విరసియుండు?
ఎచ్చోటవిడువక నిచ్చలు శుకపిక
శారికాగీతాల శ్రావ్యమొప్పు
ఎచ్చోటమాలతీ మచ్చెకంట్లొండొంటిఁ
బెనఁగొని దంపతీ ప్రేమజూపు?
ఎచ్చోటధీరుని సచ్చిత్తమునుఁబోలె
గూఢంబుగాఁబొదల్ గుంపుగూడు?

ఎచట బాలసమీరముల్ నింపుమీర
నదిజలోర్మికావళిఁగూడి నాట్యమాడు?
నచటె! ప్రత్యక్షమైయుండు ఖచరచరుఁడు,
వేణుగానవిశారద విశ్వమూర్తి!

ఆజాబిల్లి వెలుంగు లాతటిని నీలాకాశచంచన్నిశా
రాజార్ద్రిప్రభలోయన్ మిగులఁ బ్రశాంతంబుగన్ నుండగా,
రాజీవంబులు నేత్రముల్ దెఱచి వారాంగ్నాద్భుతవ్యాజము
లోన్జంసల్పుచు నున్న వేళమురళీ లోలున్ గనన్ జాల నే?—

అగణితగోసహస్రము, ననారతమున్ భుజమందుకంబళిన్
శిగముడి కేకిపింఛమును, జేతిలో వేణువ, జల్దిచిక్కమున్
జిగిమొగబిళ్లలున్ గలుగు జిన్నరగొల్లల గుంపుగూడి రా
మగువలచిత్తచోరుఁడు రమాహృదయేశుఁడ నారతంబునా
బిగిచనుదంటసీమనను బిట్టఱనొత్తుచు నేమొజేసెగా!—

ఓనళినాయతాక్ష! వినవో యలనాఁడు మదీయమోహనా
నూనవిలాసముల్ గని యొహోయనిపొన్నల సాక్షిసోలియా
నూనశరాళిబాళిఁబడి చూర్ణితదేహుఁడ వైననున్ ప్రభూ!
దీనత వేడఁగా దయనుఁ దీర్చితివాంఛల స్వైరథూములన్.—

దానిన్ మఱువ కృతఘ్నుఁడ
ననిసార్థక నామధేయుఁడౌదువు నాధా!
ననుఫలితార్థను గాగన్
దొనరింపుదయను యదుకులతనయా! కృష్ణా!—

సంధ్యారాగము దిక్కులన్ విరివిగా సంధిల్లి సింధూనదీ
వింధ్యాద్రుల్ గతిదప్పి నిశ్చలత గాన్పింపంగ గోగోపికా
వంధ్యప్రక్రియ సేవితుండగుచు గోపాలుండు శైలంబుపై
సంధ్యారాగపు దీప్తులన్ కరగి పెన్సంద్రంబునన్ గుర్రింగగా
వంధ్యార్భిమ పరాక్రముండు మురళిన్ వాయించె మోదంబుతోన్.-

విశ్వగానంబు వేణువ వెల్లి విరియ,
ఏమనీవలెంబాడ గొంతెత్తిసుంత
కంఠము సవరించుచుఁ బాడఁగడఁగుచుండ
కటకటా? ఏమిసేయుదే మాటరాదు.
ఐనమున్నవి యూహలెన్నైనఁగాని
చాలరొదచేయుచున్న నిర్ఝరులువనిఁ
గిశ్తలస్థలములఁ బెనుగండశిలలఁ
గడఁపడిం బ్రవహించియుఁ గడపనొక్క
మండుచుండు నెడారిలోసుండఁబోయి
యిను నిదాఘదాహంబున సింకిపోవు.——
కాని లోలోన సెలయేరు క్రాగిక్రాగి——
భయద నిర్ఘోష వితతులంబరమునంట
దివ్యదేశాన నొకచోట దివికిఁబొంగి
సకలప్రాణాలకాయిగ సౌఖ్యమొసఁగు
పంకజాకర మొక్కటై వఱలెనచట:——
తిరిగినీవలెంబాడ యత్నింపుచుండు
తెల్ల మొగిళుల తేజీల తేరులెక్కి
భావనాలోకమున వ్రాలి వాంఛతోఁడఁ
బైపికేగితిని గాని నిష్ఫలములయ్యె:——
హృదయమున గాటమౌ లజ్జయుదయమయ్యె
దుఃఖజలధియుఁబొంగి బోఁదోచుచుండె
అంతవీనిఁబా నెంతో దురంతభార
వహనకోర్వక నో ప్రభూ! పాడుజీవి
కుర్రింగిపోవును నిచటికో కూపజలగ;
లోతు తెలియని పాతాళభూతలాన——
రుద్ధమైనట్టి నాకంఠ గృహమునందు
మూర్ఛవోయిన సెలయేటి మ్రోతకలదు
మురళిగానప్రియా! చాలు; మోక్షమిదియె.

# న వ్వు పు వ్వు లు

భార్య:—నవరుచులతో కూడుకొన్న భోజనం మీరు యింటికివచ్చేసరికి అమర్చిపెడుతున్నాను; యింతకూ నాకు యేమొచ్చిందని?

భర్త:—ఐతే మంచిదే, నీవు అదృష్టవంతురాలవు; నాకులాగు నీకు కూడా అజీర్తిరాలేదు, అందుకు సంతోషించు

* * *

తమ్ము:—ఎన్నాళకు తెచ్చారు యీ శాలువ ఇంక వెచ్చంగా పడుకుంటాను లెండి ఇది కప్పుకొని

రామ:—(విసిగి) వెచ్చగా పడుకుంటావనికాదు, దెప్పి పొడుపులు లేకుండా సాదింపులు లేకుండా వుండడానికని తీసుకువచ్చాను.

* * *

"ముద్దులు చాలా అనారోగ్యానికి కారణమౌతవి."

"నే నెప్పుడు—"

"ముద్దుల మజాను యెరుగలేదా?

"—అది కాదు అనారోగ్యానికి గోనుగా లేదు."

"ఇంత హాటాత్తుగా మీ ఆయన వెళ్ళిపోడానికి కారణం—?"

"అదేనమ్మా, నామీ తెలియకుండా వుంది. ఉదయం పది గంటలకు, మా అమ్మాను నా యిద్దరు చెల్లెళ్లనువచ్చారు. వాళ్లు యిలా యింటిలో కాలు పెట్టారో లేదో, ఆయన ట్రంకుపట్టుకుబయల్దేరారు"

* * *

"కమల శారీరంగురించి వీళ్లంతా యింత యెక్కువగా చెప్పుకుంటారేమిటి? ఆమెకన్నా ముందుగా పాడిన సరళ శారీర సంపద ముందు కమలగాత్రం యేమాగుతుందిని"

"స రే, సరళకు శారీరసంపదవుంటే కమలకు ధనసంపదవుంది."

* * *

"అయ్యో, యివ్వాళ ఉదయం ఒక ఆడమాషిని కరచినకుక్క మీదేకదండి"

"ఔనండి, దానితో మహాతంటాగా వుంది"

"ఈ మిఠాయి ఆ కుక్కకు పెట్టండి, అది మా అత్తగారినే కరిచి తరిమింది లెండి"

# సమాశ్వాసము

శ్రీ పాటిబండ మాధవశర్మ.

ఏల యీరీతి శోకగీతాలనాల
పించుచుంటివి? మాధురి ఇంచుకేని
గానుపింపదు; వద్దుసుమీ! వనల భు
జింపగల్గిన కంఠాన జీరదోచు
చుండెనిక లవమే నెత్తకోయిగళము!

శోకభరమున లోకమ్ము చూడలేవొ?
బుద్ధిమాంద్యత యేమేని బొరసెనేమొ?
కాకయుండిన సకల లోకాలు సంత
సమ్ము నెందెడి మధుర ప్రశాంతవేళ
శోకగీతాల నాలపించుచు మషీమ
యమ్మొనర్తురటయ్య యేరైన పికము!

శారికాకీరబంభర వారమెల్ల
మృదులసంగీత తతమాధురీస్రవంతి
కలను లోకాన వెల్లువల్ గొలుపుచున్న
వో పికోత్తమ! ఇకమానవోయిచింత!

ప్రకృతిరమ దేవదేవు నర్చనమొనర్చు
నుదయగీతానగలిపి నీమృదులకంఠ
మెత్తిపాడుదురు గాక; పికేశ! ఇట్టి
భావనాతీతశోభావిభాసితమ్ము
నీప్రశాంతనవోషస్సు నీవిధాన
పాడుసేతురటయ్య నీవంటివారు!

మఱచినాడనునిన్న నీసరసనుండి
ఇంపుగానీస్వరము నలయించి పంచ
మస్వరమున పాటలంబాడి స్వర్గ
మునకుసోపానములను గట్టెనుగదోయి!

నీదుకామిని; నేడుకాన్పింపదేమి?
కామినీకంఠమిళితమ్ము గానినీదు
గళరవమ్మునమాధురి గానరాదు!
ఆరెజీవకళల్ త్వదీయరమణీయ
గానమందునగాని దేహానగాని!

"తృణకణములు"నుండి

# సర్ప తేలు విషసంజీవిని

(రిజిష్టర్ ట్రేడుమార్కు)

**మందు పడినతోడనే విషము పారిపోవును! ఏడ్పుతో వచ్చువారు నవ్వుతూ పోవలయును!!**

ఈమందువల్ల గుణము లేదని ఋజువుచేయువారికి 100 రూపాయలు బహుమతి.




మనదేశములో ఈమందు ప్రతియింటిలోను ముఖ్యముగా యుండితీరవలయును. ఇది ఆంగ్ల, యునాని, ద్రవిడ, ఆంధ్ర వయిద్య నిపుణులచేత మెప్పుదలపొంది యున్నది. యెన్ని దినములు నిలువయుంచినను ఈమందుయొక్క గుణము మారదు. తేలు, నండ్రగబ్బ, జర్రి, పాము, ఎలుక, ఇంకను యితర విషజంతువుల విషములను రెండు నిముషములలో పరిశుద్ధముగా నివారణ కలుగజేయును,

ప్యాకెట్టు 1-కి 0-8-0.
తపాలా ఖర్చు 0-4-0.

ఒకేసారి 3 ప్యాకెట్లు కొనువారికి
తపాలాఖర్చుతో సహా 1-8-0.

,, 12 ప్యాకెట్లు కొనువారికి
తపాలఖర్చుతో సహా 5-0-0.

వర్తకులకు 100-కి 25 చొప్పున కమిషను యివ్వబడును.

# ఓటోలీల సెంటు




ఈ సెంటు మిక్కిలి వాసనగలది. దీనిని మీయొక్క చేతిరుమాలులో లేక చొక్కామీద వేసినయెడల 2 దినములైనను వాసన పోనవు. ఇందులో ఆల్కహోరు, సారాయం మొదలగు మత్తుపదార్థము కలుపలేదు. ఈ సెంటు బహురమ్యమైన చిన్నపెట్టెలో చిన్న అద్దపు మూతగల సొగసైన బుడ్డిలో ప్యాకుచేసియుండుట వల్ల క్రిందపడినను విరిగిపోవునన్న భయముపడను. ప్రయాణము చేయునప్పుడు సదా జేబులోనే వుంచుకొనవచ్చును.

ఒక డ్రాం ధర 1-0-0. అర డ్రాం 0-10-0.

# 130 సామానులు అడంగిన పెట్టె

దీని వెల రు. 2-12-0



దీని వెల రు. 2-12-0

సామానుల జాబితా:— 18 క్యారట్ గోల్డుపాలీసుగల అందమయిన పౌంటన్ పేనా 1, ఇమిటేషన్ రవవుంగరాలు 2, పగడపు గుండీలు 12, రత్నాలు పెట్టిన బ్రూచ్ 1, జపాన్ నూతనబొమ్మలు 6, అందమైన ముఖము చూచు అద్దము 1, దంతపు దువ్వెన 1, మడతకత్తి 1, అందమయిన సాదా కత్తి 1, కొందిసేపను నూతన రీగపు వుంగరమున్న గొలుసున్ను 1, మేలయిన పెన్సిలు 12, పెన్సిలు మూతక్లిప్తోటి 1, పెన్ హోల్డరులు 6, మేలయిన నిబ్బులు 12, మనిపర్సు 1, ఇంకిబుడ్డి 1, ఇంకిమాత్రలు 12, సెంటుబుడ్డి 1, ట్రాన్స్ఫరు పటములు 32, అందమయిన సేఫ్టి పిన్నులు 25,
మొత్తం 130 సామానులుగల పెట్టి 1-కి 2-12-0,

## నారాయణ సంజీవి

### తైలము



ఈ అపూర్వమైన తైలము యొక్క ప్రభావమును విశేషించి వ్రాయనలవి గాదు. వేయేల! యీ తైలమును వారమునకు రెండు స్నానములు వంతున 10 స్నానములు చేయువారికి అరని పైత్యము, పొందు దినములు జెందిన వాతజ్వరములు, 13 విధములజన్ని, గొంతు నరములలో గలుగు వ్యాధులను అస్థివెట్ట, అస్థిజ్వరం, కపాళశూల, కండ్లమంట, తీట, గజ్జి, నవ్వ, పీనసం, ఒంటితలనొప్పి మొదలగు అనేక వ్యాధులను స్వస్థపఱచిదేహమునకు కాంతియున్ను సౌఖ్యమున్ను జ్ఞాపకశక్తియున్ను యిచ్చి కండ్లకు మంచిప్రకాశము కలుగజేయును.

ఎల్లప్పుడు చదువుటయందే మనసు యుంచు ప్లీడర్లు, చదువరులు, విద్యార్థులు విలేజీ మునసీఫులు, కరణములు, జడ్జీలు వుపాధ్యాయులు మొదలగు యావన్మందిన్ని ఈ తైలమును రాచుకొని స్నానముచేసినయెడల వాండ్లకు గలుగు వుష్ణము మైకము, తలచుట్టూట, సోమరితనము, కండ్లమంట ఈ వ్యాధులన్నిటిని ఖుడించును.

దీనిధర 15 తులములుగల డబ్బి 1-కి 1-0-0.

## వెంట్రుక లూడ చేయు

### చూర్ణము

ఈ చూర్ణము కొంచెంతీసి నీటిలోకలిపి రంగించి రోమములుండుచోటికి పట్టించి 5 నిమిషములుంచి దళసరి కాగితముక్కతోగాని, తాటియాకుతోగాని ఊడ్చివేసినచో మందు పట్టించిన స్థలమున రోమం సులభముగా నూడిపోవును. మంటలు, మాడిపోవుట మున్నగునవి యుండవు. బుడ్డి 1-కి 0-8-0.

నరసిన వెంట్రుకలను

## నలుపుజేయు తైలము




దీనికంటె యెక్కువ యగు తైలము యీ భూమండలమున లేదు. ప్రస్తుతము అనేకవిధములుగ తయారు చేయబడి విక్రయించు చున్న కష్టతైలములు వెంట్రుకలను నలుపుజేయక పెస్తవెంట్రుకలవలె యెరుపుగాను, నలుపుగాను, బూడిదరంగుగాను చేసి వికారము కలిగించుచున్నది. మా యొక్క తైలము నరసినవెంట్రుకలకు పూసిన 5-నిమిషములలోగా నల్లనివెంట్రుకలవలెజేయును మిగుల కాంతియునిచ్చును. పైజెప్పిన వికారస్వరూపములు వీటియందుండవు. దీని చరిమినతర్వాత ముఖలక్షణమున్ను కలుగుటవలన వయోధిక్యము గల వారున్ను బాలురవలె కనబడుదురు. ఇదినిజము.

సీసా 1-కి ధర 1-0-0

ఫ్రెంచిదేశపు అందమైన శయ్యాగృహ పటములుగల

## ఫోటో ఆల్బము

స్పెషలుగా ఫ్రాన్సుదేశమందలి చక్కని సుందరీ మణులయొక్క ఫోటోలనుండి తయారు చేయబడినది. పడకటింట్లలోను, బంగళాలలోను, అలంకారముగా నుంచుకొతగిన పటములివియే. వలపు పుట్టించునట్టి నానావిధములగు పటము లిందులో నున్నవి గనుక శృంగారచేష్టల తెరగుల నీపటముల మూలముగా జూచి యానందించవచ్చును. 12 పటములుగల ఒక ఆల్బం వెల 1-12-0.



# అయఃతంగ ద్రావకము

భుజ అయః కాంతసంజీవి-యగు ద్రావకంబుగా
భయంబెంతయుగా లేక-పానంబు సేయగు
పయోవంతుండై కామ- వాంఛా ప్రసక్తిగా
జయంబొందు నిక్కంబు సందేహమేలా


ధాతువృద్ధికి సేవింప దగిన **లోహము** ఇనుము. ఇనుముతిన్నవారికి నఱపు, ముదుసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. దీనిని సేవించుటచే మునుపుండిన బలముకన్న విశేష బలము నిచ్చును. ఈ ద్రావకమును కొని సేవించి గుణములను గ్రహింపుడు.

## ద్రావక సేవనముచే గలుగు గుణములు

1. ఉష్ణముచే రాలెడు వెండ్రుకలు పెరుగును, 2. కాలుచేతులు, కండ్లమంటలు పోవును, 3. **ముఖమునకు** తేజస్సు నిచ్చును, 4. వాతము ఉష్ణమును పోగొట్టును, 5. కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పులను పోగొట్టును, 6. ఆకలి జీర్ణశక్తిని కలిగించును, 7. సడలిన నరములు బలిష్ఠముగ జేయును, 8. పచ్చ కామిలా, పాండువు, సల్మము, కాళ్ళచేతులువాపు, నడుమునొప్పి కలవారు 8-రోజులు సేవించిన జాలును. నెత్తురుపుష్టి లేనివారు 40 రోజులు దీని కొని సేవించిన జాలును. రోగములు పోయి సుఖమును పొందుదురు.

(అర్ధమండలం) 20 రోజులకువచ్చు మందు 1-0-0 (ఒకమండలం) 40 రోజులకువచ్చు మందు 1-12-0

# కృష్ణసంజీవి




ఈ అవుషధము వల్ల కుదురునట్టి వ్యాధులు. తలనొప్పులు, పార్శ్వనొప్పులు, జెలుబు, చిడుములు, గాయములు, వాపులు, దగ్గు, తేలుకాటు వీటి నన్నిటిని కుదుర్చుటకు ఇది దివ్యౌషధము. ఈ మందు నొప్పికలిగియుండుచోట 2 లేక 3 నిముషములు బాగా మర్దనా చేసినచో నొప్పులన్నియు మాయమగును. పసి పిల్లలకు కలుగు శైత్య నొప్పులకు సహా దీని వాడవచ్చును. ఇది ఒక్కొక్క కుటుంబములోను, ప్రతి ప్రయాణస్థులచేతిలోను యుండితీర వలయును.

దీని ధర బుడ్డి 1-కి 0-8-0, 12 బుడ్లు 5-0-0.

# "జికర్ర్యూర్" అను మేహ తెలుపును

## మూడు దినములలో నయముచేయును.

వేశ్యలతోడను, రోగులతోడను, అనేక స్త్రీలతోడను, సంసర్గము చేయుటవల్లను, యెల్లప్పుడును కామోపభోగమునందే యిచ్ఛగల వారగుట చేతను, అట్టివారికి అత్యుష్ణముచేత మేహరోగము, సవాయిపుండ్లు, ఒరిసె గడ్డలు, తెలుపు, పసుపు, పచ్చ మున్నగు నానావిధ రోగములు గల్గుచున్నవి. వాటిలో ముఖ్యముగా ప్రమేహము మూత్రకృచ్ఛ్రము, మూత్రము నాళమందు మంటలు, తెలుపు వ్యాధి, బట్టంటు మున్నగు క్రూరమగు వ్యాధులకు యిది మిక్కిలి అనుకూలమైన మందనుట నిశ్చయము. ఇందు విరేచనము కలుగజేయునట్టి గుణములేదు. పథ్యములేదు. దీనిని ఉపయోగించు పద్ధతి మందుతోటి నంపబడును.

బుడ్డి 1-కి 1-0-0

## ధనలక్ష్మీ కంపెని, సౌకార్ పేట, మదరాసు.

అనేకులచేత యోగ్యతాపత్రములు పొందిన రిజిష్టర్డు ట్రేడుమార్కుగల


వెంట్రుకలు పెరుగు

# శకుంతలా పరిమళ తైలము



ఈ తైలము బాగుగ రమణీయమగు వాసన చెప్ప నలవి గాదు. తలకు చరిమిన పుట్టిన పిదప పొరుగు ఇండ్లకుకూడా వాసన ఘుమఘుమాయించును. వెంట్రుకలను దట్టముగ పెరుగనిచ్చును మెదడునకు చలవ కలుగనిచ్చును. కండ్లకు చల్లదనమునిచ్చును, మెదడు యందుండు రోగములను శీఘ్రముగా నివారించి కంటి యందు నిగనిగలాడుట, తలలోనుండు కురుపులు, వెంట్రుకలు రాలుట, పుండ్లు, నిద్రలేమి, దేహమునందు తీట, గజ్జి, చర్మము, చెమటకాయలు, కలవరించుట, మనోవ్యాకులం, జ్ఞాపకమరుపు మొదలగునవి పోగొట్టి జ్ఞానశక్తి కలుగజేయును. ముఖమునకు తేజస్సునిచ్చును. ప్రస్తుతము కొందరు ఉపయోగములేని చమురును, పేరు లేని సెంట్లను వర్ణించి పెట్టలేని పేరు పెట్టి అనేక విధములుగా పత్రికలు ముద్రించి ప్రచురించుచున్నారు. అటువంటి వారి ప్రకటనలను నమ్మి మోసపోవలదు. కొందరు మహా శాస్త్రజ్ఞుల సలహాను అనుసరించి ఈ చమురు అనేక వనమూలికలు మొదలగువానితో మనోహరమగు వాసనద్రవ్యములను చేర్చి తయారు చేయించి వేలకొలది సీసాలు విక్రయించి అనేక యోగ్యతాపత్రములను పొందియున్నాము. ఒకసీసాను పరీక్షించి చూచిన నిజము తెలియును. 5 తులములు సీసా 1-కి 0-12-0.

## ఉదరక్రిమి సంహారబిళ్ళలు



ఈ బిళ్ళలో ఒక సంవత్సరపు శిశువులకు అర్ధబిళ్ళయును, ఇతరులకు ఒకటి లేక రెండు బిళ్ళలు చొప్పునను యిచ్చినయెడల కడుపులోనుండు చిరుపురుగులును ఏలికపాములును సులభముగా బయలుపడును.

8-బిళ్ళలు 0-6-0

## కుండలాది తైలము



చెవిలో చీముకారుట చెవిలోపోటు చెవి పోటు ఇత్యాదులను ఈ తైలము నోటీసులో చెప్పినట్లు రెండుపూటలును రెండు మూడుబొట్లు వంతున చెవిలో విడిచి 2 నిమిషముల పిదప వంచి వేయవలయును.


ఒక ఔన్సు సీసా 1-కి 0-4-0

## నేత్రరోగనివారిణి తైలము



ఈ తైలము ప్రతిదినము వుదయం కన్నులకు వుపయోగించిన యెడల కన్ను నొప్పి, పోట్లు, మూతపడుట, నీరు కమ్ముట, మబ్బుగా నుండుట, కన్నులమంటలు నేత్రవాపులు మొదలయిన వ్యాధులను హరించును. ఈ తైలము వుపయోగించుచుండినచో నేత్రములకు చేదుపు లేక సులోచనము వేయనక్కర లేకుండ ఉండవచ్చును. డబ్బి 1-కి 0-8-0.

కరుణానిధి డిపో, నెం. 6, వెంకటేశ మేస్త్రి వీధి, మదరాసు.



## వెంట్రుకలు పెరుగు

## సువాసన చుక్కలు

ఇవి మంచినూనెయందుగా లేక కుంకాయనూనెయందుగాని కలిపి ప్రతిదినము కురులకు రాసుకువచ్చినను కురులు మిక్కిలి వూడలవక పెరుగును ఇవి చరముపూవచ్చిన పేనులు, చుండు ఇవి యన్నియు చేరక కురుపులురాక మెదడునకు బలముకలిగించును.

బుడ్డి 1-కి 12 అణాలు.


## నీలగిరి యూకలిప్టస్ ఆయిల్




ప్రసిద్ధి కెక్కిన ఒక అనుభవ వైద్యునివలన ఈ తైలము కనిపెట్టబడినది. ఇది వాంతిభేది, ప్లేగువ్యాధి, తేలు మొదలైన విషజంతువులకాటు, కత్తి వగైరాలతో నరుకుగాయములు, సరపులు, సులుకు, వేడినీళ్లుతగిలి కొదిరిన బొబ్బలు, చిరికిన బొబ్బలు, ఇంఫ్లూయంజా, మలేరియా, సకలవిధ జ్వరములు, దగ్గు, కఫ్ఫువాయి దగ్గు, వాయువు, పళ్లపోట్లు, సంధ్లునొప్పి, తలనొప్పి, ఒంటి తలనొప్పి, సన్నిమంటలు మొదలయిన వ్యాధులను ఖండించదగిన ఈ దివ్యౌషధమును ఒకరుకొని ఉపయోగించిన మరొకరున్ను నిమ్మళ పలుమారు నడుగుదురు.

ఒకటవున్సు బుడ్డి 1-కి 0-4-0, డజను 1-కి 2-[illegible]-0.

## మిన్సారం అను స్వాంతవుంగరము



ఈ వుంగరమునయందు స్వాంతశక్తి యెప్పటికైనను చెడదు. ఈ వుంగరము వున్నంతవరకు దానియందుగల శక్తి మారదు. ఇవి బాలబాలికలు, స్త్రీపురుషులు ఉపయోగించవచ్చును.

ఇది అనేకలోహములును స్వాంతశక్తియు చేర్చబడియున్నది. చూచుటకు బహుఅందముగాను వినోదముగాను నుండును. ఈవుంగరము వ్రేలియందు వేసుకొన్నంతమాత్రమున దానియందుండు స్వాంతశక్తి వ్రేలిమూలకముగా దేహమంతయు వ్యాపించి దేహమునకు బలమిచ్చునదేగాక దేహమునందుండు వ్యాధులను పోగొట్టి ఆరోగ్యవంతులుగ చేయడంగాక యితర వ్యాధులను దగ్గరకు చేరనీయదు.

### ఉపయోగించు పద్ధతి

ఈ వుంగరమైనది రాత్రికాలమున ధరించుకొనినను అంటువ్యాధులు, జ్వరము, వాతిభేది, గుండెనొప్పి, ఇంఫ్లూయంజా, క్షయము, కుష్టము మొదలైన వ్యాధులను చేరనివ్వక చేయించును. అందువలన పిన్నలు పెద్దలు కూడ వుపయోగించుకొనవచ్చును.

ఈ స్వాంతశక్తి వుంగరమును ఒకరు వుపయోగించిన వుంగరమును మరొకరు వుపయోగించుకొనకూడదు. **వుంగరం 1-కి 1-8-0, వుంగరములు 3-కి 3-12-0.**

కరుణానిధి డిపో, నెం. 6, వెంకటేశ మేస్త్రీ వీధి, మదరాసు.



# కాఫ్ కియూరా్ అను క్షయహారి

ఈ మందు పుచ్చుకొనిన కఫదగ్గు, ఈడుపు దగ్గ, శ్వాసదగ్గు, క్షయదగ్గు, దగ్గుటవలన కలుగు గొంతు మంట, గొంతు కరకరపు, నిద్రలేకపోవుట, సీతలమైన వస్తువులను బుజించుట వలన కలుగు దగ్గు మొదలగు దగ్గులను కండించి కఫమును బయటికి వచ్చునట్లు చేయును. 4 దినములలోనే దీని గుణము తెలియగలదు.

ధర బుడ్డి 1-కి 1-0-0.

# దేవదారి సత్తునూనె



ఈ మహా దేవదారి నూనె అనేక వనమూలికల సరములు, మేలైన దేవదారిసత్తు, ఆవుపాలు మొదలగు యనేక సామానులుచేర్చి తయారుచేయబడినది.

ఈ నూనె వారమునకు రెండు మారులు శిరమున రాసుకొని తలఅంటు స్నానము చేస్తే కన్ను మంటలు, కంటిలో సిరు కారుట, చెవిలో పోట్లు, తలబారం, మెదురు ఉష్ణము, ఒంటితల నొప్పి, సాతేస్వరం, పైత్యపాండు, పచ్చకామాల. హస్తిజ్వరము, నాలుక యెండిపోవుట, కాళ్లు చేతులు మంటలు, శరీరము రము తెలుపగుట మొదలగు మేహ రోగములను నివారించును. ఈ నూనె తలకు రాస్తూ వచ్చుటవలన వెంట్రుకలు నల్లగాను నిడుపుగా పెరుగును వెంట్రుకలు కొనబగులుట, రాలుట మొదలగునవ్వ మానును, శరీరము పరిమళముగా నుండును. తలఅంటుస్నానము చేసిన దినమున సీతలమైన వస్తువులు బుజించకూడదు. పగటి నిద్ర, స్త్రీ సంభోగము మొదలగునవి పనికిరావు.

ధర ఒక సేరు నూనె డబ్బి 1-కి రూ 1-12-0.
అర. సేరు ,, ,, 1-0-0.

# సర్వమేహ నివారని ద్రావకము

ఈ ప్రసిద్ధిచెందిన ద్రావకము, ఉదయము సాయంకాల రెండుపూటలు చొప్పున 10 దినములు పుచ్చుకొనిన బహుదినములుగా దేహములో యిమిడియుండు మేహరోగములు, మేహవాయువు, ధనుర్ వాతము, కాళ్లుపట్లు మేహము వల్ల కలుగు రణములు, పగల్లు, గ్రంథి మొదలగు వ్యాధులను కుదుర్చును. కటినపత్యములేదు. పాలుపెరుగు మొదలగునవన్నియు భుజించవచ్చును, విరేచనము, బలహీనము, ఆయాసము మొదలైనవి కలిగించక సుఖముగా వ్యాధినిఖండించును. ధర సీసా 1-కి 1-8-0.

గమనింపుడు! స్త్రీల పాలిటి వరప్రసాదము!! కొని పరీక్షించుడు!!!




# పుత్రసంతాన సంజీవినూనె

స్త్రీల యొక్క గర్భమున పురుగులుచేరి ఇంద్రియమును నాశపరచుటచేతను పదేపదే భోగేచ్చచేయుటవలనను గర్భగోళమునందు కండపెరిగి రక్తగడ్డయున్నను, వాయువు, పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టివారు యీ నూనెను ఉదయం సాయంకాలములందు 1 లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు గవించినచో గర్భగోళనమున నుండు ఆరువిధములగు రోగములను నివర్తించి వెంటనే గర్భము నిలుచునటులు జేయును.

ధర 1-కి 2-0-0.

# మన్మథ స్తంభన మాత్రలు



స్నేహితులారా! అనేకులనేక రకములుగా తయారుచేసి అనేక పేర్లు కల్పించి పంపుచుండు మాత్రలను మీరు చవిచూచియే యుందురు. అయితే గుణమును మాత్రము మీరెరిగియుండరనుట నిశ్చయము. మాయొక్క స్తంభనమాత్రలట్టివి కావు. ఈమాత్రలలో నొకటి సాయంకాలము ఆరుగంటలకు నోటవేసుకొని మ్రింగి తర్వాత పాలు తాంబూలము వీటిని పుచ్చుకొన్న పిదప ప్రవర్తించి చూచినచో మహత్తయిన సుఖానందమును పొందగలరు. అనుభవించి చూచినవారికే దీని తత్త్వము తెలియును. ఈ మాత్రలను డైరెక్షనలో చెప్పినమేరకు 10 రోజులు సేవించిరేని పురుష సింహమువలె బలము, తామరపుష్పమువంటి ముఖకాంతియు, సౌర్యము, ధైర్యమున్ను కలుగును. పలుచబడిన యింద్రియమును గట్టిపరచుటకు దీనికంటెను వేరెంగును లేదు. ఉపయోగించు విధము మందుతో కూడా పంపబడును. వెంటనే వ్రాయుడు. డబ్బి 1-కి 2-0-0.



# పురుషులు ఉపయోగించు రబ్బరుసాధనము

ఇదియొక ఆశ్చర్యకరమైన గొట్టము. పురుషులు సంభోగకాలమందుపయోగించుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. స్త్రీలకుండు అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటే వేరేదియు ఉపాయము లేదు. దీనిని అందరునుపయోగించ వచ్చును. దీనివలన కీడేమియు గలుగదు.

ధర 1-కి 1-0-0.

# స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము

శాస్త్ర పరిశీలన మొనర్చి గర్భనిరోధమునకిదియే యని తెలుసుకొనబడిన సాధన మిదియొకటియే. మేలైన రబ్బరుతో తయారు చేయబడినది. పట్టుదారముతో కూడ పంపబడును. పై చెప్పిన సాధనము నెట్లు వాడవలయునో ఆవిధానమును తెలుపునట్టి కాగితమును కూడ పంపెదము. పాశ్చాత్యులీగొట్టమునే ఉపగించుచున్నారు.

ధర 1-కి 2-8-0.

# కస్తూరి మాత్రలు




శరీరములో ఏయొక్క వ్యాధి కలుగకుండ యుండ కోరువారు, ప్రతిదినము భోజనానంతరము తాంబూలముతో గాని లేక ఉత్తినేగాని, ఈ మాత్రను సేవించుతూ వచ్చినట్లయితే, పడ్లనొప్పులు, అజీర్ణము, శైత్యవాయువు, జలదోషము, మొదలగు వ్యాధులను ఖండించును. జీర్ణశక్తి గలిగించి నోటియందున్న దుర్వాసన, నోటిపుండ్లను పోగొట్టును, గర్భిణీస్త్రీలు ఈమాత్రను సేవించిన ప్రసవకాలమందు గలుగు సీతలం, జన్ని, సైత్యం మొదలగువ్యాధులనుండి తప్పించుకొనవచ్చును.

పిల్లలనుండి పండు ముసలివాండ్రకును గలుగు కపం, దగ్గు, కొంతులో గురగురపులు, జ్వరం, తలలో భారం, మొదలగు వ్యాధులకు వయస్సుకు తగినట్లు 2 మొదలు 4 మాత్రలు వరకు ఇచ్చిన గుణము కలుగును.

ధర బుడ్డి 1-కి 0-12-0.

# రాత్రివేళలో గంటచూచె రిస్టువాచు

# ముంజేతి గడియారము





రాత్రివేళలో గంటనుచూచుటకు ఈ గడియారమునకు, దీపము వెలుతురు లేకనే గంటచూడవచ్చును రేడియం అను యొక విధమైన వస్తువును అంకెలయందును ముల్లుయందును చేర్చి యుండుట వల్ల రాత్రివేళలో గంటలు చక్కగా నగుపడును. ఎంత చీకటిగానుండునో అంత బాగుగా అంకెలు కనబడును. రెండు, లేక 4, 6, 8 మూలలు గలిగి నిక్కిల్ రేడియంవాచి తోలుపట్టితో 7-0-0.

,, బంగారుగిల్టు రేడియంవాచి ,, 8-0-0.

# రోల్డు గోల్డు ప్లేటు న్యూమాడల్

# ముంజేతి గడియారము





ఇందులో కనబరచిన రకములలో యేరకపు గడియారము కావలయునంటేను అరకము పంపెదము. ఒక్కొక్కటి మిక్కిలి సొంపుగా నుండును. దృఢమైనవి. చేతిపై ధరించునప్పుడు బంగారు నగను ధరించుకొని నటులుండును. ఇంకలి ప్రతి వాచీకిన్ని రోల్డు గోల్డు ప్లేటు గల చెయిను ఉచితముగా పంపబడను.

ధర 4-15-0. తపాలఖర్చులు ప్రత్యేకము.

# 15 కెంపులు చెక్కిన రేడియం వెండి

# లీవరు గడియారము



ఇదిమిక్కిలి మేలైన లీవరు గడియారము, ఇందులో 15 కెంపులు చెక్కియుండుటవల్ల చాలదినములవరకు బాగుగా పనిచేయును. చీకటి పూట గంటను చూచుకొనుటకు రేడియం అను వస్తువును అమర్చబడియున్నది. సరియైన వేళలు చూపతగిన రోమనామల్ డయలుగల లీవరు పనితనముగలిగి చాల బలమైనది. అందము గల్గినది.

| | | |
|---|---|---|
| ఎనిమిది దినములకు బీగముయివ్వు నిక్కలు రిస్టువాచ్ | | 18-0-0. |
| ,, | రేడియం ,, | 19-0-0. |
| ,, | వెండికేసు సాదావాచి | 20-0-0. |

**వీటికి 8 రూపాయిలు అడ్వాన్సు ముందుగా పంపవలయును.**

# రతిమన్మథులవలె మీరుకూడ యేల సుఖముగ జీవింపరాదు?

## శాస్త్రానుకూలముగు సంసార జీవనము

యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన ఆవశ్యకత యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీనకామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్రస్త్రీలు కామశాస్త్రమును క్షున్నముగ పఠించుచుండెడివారు. అట్లులే రాచయువకులుకూడ కామకళ నెరిగియుండెడివారు. అందువలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యాగృహవర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడివారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు, వారిశాస్త్రవ్యాప్తమునకు పాటుపడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుకాని కానవచ్చుటలేదు. నాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమూల రాజస్థానములందో చిక్కువడియున్నది, జనుల అందుబాటులో లేవు,

కాన యిటీవలనే మేముకొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జతచేయ వలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువది మూడు విపులప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారు వారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుపబడియున్నవి. నాయికా నాయకులు వారి వారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి స్త్రీ పురుష వర్తనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయగలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించు టెట్లు బంధనలయొక్క యవసరము మున్నగువిషయములన్నియు యీ గ్రంథమందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీ పతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొలుకురీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొనితీరవలయును.

గ్రంథము వెల 1 కి రూ. 2. పోస్టుకర్చు అ. 7.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

రెండు గ్రంథములు ఒకేసారి కొనుచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

## ఆపదనుండి రక్షించునది!

## అందరిని యాదరించునది!!

సుప్రసిద్ధ ద్రవిడ గ్రంథకర్తయగు మూశి రాజగోపాల భూపతిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 250 పేజీలుగలది. 16 చిత్రపటములతో గూడినది. దళసరి కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండుచేయబడినది.

వెల రు. **1-4-0.** ఆనందబోధిని చందాదారులకు రు. **1-0-0.**

పోస్టుఖర్చు ప్రత్యేకము.

# మతివంచన దీపిక.

ముఖ్యముగా గమనించ వలసిన విషయములు.

ధర్మదేవతయు, సత్యదేవతయు తలవిరబోసి నాట్యము చేసిన పుణ్యభూమియగు మన భరతఖండమున, కలిప్రవేశమునుండియు ప్రజలు ప్రకృతికి లోనై ధర్మచింతనుండి తప్పి యధర్మ చింతకు వశులై యల్లలాడుచున్నారు, దాని ఫలితముగ దేశమున క్షామదేవతయు, ప్రజలకు సోమరితనమును తాండవమాడుచున్నది, ఇట్టిస్థితికి దేశము పాల్పడుట వలన, వంచన, అబద్ధము, పంచమహాపాతకములు, కనివిని యెఱుగని విధములగు మోసములు, దినదినే క్రొత్త మాదిరీలుగ పరిణమించు వ్యాపారమున మోసము, వ్యవసాయమున మోసము, వేడుకలలోను మోసము, వైద్య మాంత్రికమున వంచన, జ్యోతిషమునను మోసము, హోటళ్ళలోను మోసము, రైలులోను మోసము, స్టీమరులోను మోసము, నీతిసభలలోను మోసము, దేశసేవలోను మోసము, దేవాలయములలో మోసము తటాకములలో మోసము, ఇటుల ప్రజలు ప్రవేశించు చోటెల్ల మోసములుగనే కనబడుచున్నది. ప్రపంచమంతయు నిటులే మోసమయముగ నుండుటచే, నిర్వంచకులగువారు ఇట్టి మోసముల జిక్కి పరితపించుచున్నారు. కావున నా మోసములకు వశులు కాకుండుట కీగ్రంథములో 121 మోసములు మిక్కిలి సాధనభూతముగ నుండునటుల వ్రాయు మోసకార్యము లెటుల జరుగుచున్నదనియు దాని యాంతర్య రహస్యములు వీగ్రంథమున వివరముగ వ్రాయబడియున్నది. దీనిని చదువుట వలన వంచకుల మాయాజాలములనుండి తప్పి యన్నిటను జాగ్రతగలిగి యుందురనుట నిశ్చయము. మోసములకు జిక్కి చేతిద్రవ్యమును దారబోసికొనక సమర్థులై యుండుటకిది మార్గము తప్పక జూపును. ఇదింగాక ద్రవిడభాషలో నప్పటికే మూడు ముద్రణలు అయిపోయి నాలుగవ ముద్రణ జరుగుచున్నని.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

ఆంధ్రము చదువు ఆంధ్రసోదరుడా!

# నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొన నిచ్చగలదా?

అటులైన నేడే ప్రారంభింపుము.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది, అట్టియవసరమున అందరును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును, చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రమునే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్లభాషను నేర్చుకొనుట కవకాశము కల్పింప బడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై విపులమైయున్న,

# ఆనంద ఆంగ్ల భాషా బోధిని.




వెంటనే తెప్పించి చదువుకొనవలయును, ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషు భాషను నేర్చుకొని యెక్కువ లాభము సంపాదించు చున్నారు. ఈ గ్రంథమందు అక్షరములు, వాటిఉచ్చారణ, పదములు, వాటిధ్వని, వాక్యములు, వాటి రూపము, వాక్యము నెట్లు సునాయాసముగ వ్రాయుట, ప్రయోగించుట మున్నగు విషయములన్నియు ఆంధ్రమునను, వాటి ముందు ఆంగ్లమునను వ్రాయబడి యున్నవి, ఉపాధ్యాయుడు లేకుండ, ఆ కొరతపాఠకునకు లేకుండ చేయగల దిదియొక్కటియె గ్రంథము.

ఈ గ్రంథసహాయమున ఆంగ్లమును చదువుట, వ్రాయను, సంభాషించుట కొలదిమాసములలోన నేర్పల పాటుపడవచ్చును, పదివత్సరముల కాలములో నేర్చుకొను ఇంగ్లీషుభాష ఆరుమాసములలో నేర్చుకొనవచ్చును. ఈ ఉత్తమగ్రంథనుందు ఆంగ్ల కథలు 16 నిండు పేజీలచిత్రములును గలవు. 728 పేజీల యీ బ్రహ్మగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి ఆంధ్రుడును చదువవలయును. పుస్తకము వెల 2 రూపాయిలు. పోస్టేజి 8 అణాలు.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

ఈ పుస్తకము ద్రావిడభాషలో కూడ నున్నది. వెల రు. 2.

0- 8-0

0-12-0

అత్యద్భుతములు!  అపూర్వములు!!  నీతిబోధకములు!!!

# కుటుంబ వినోద కథలు.

ఈ పుస్తకమునందు అణగియుండెడి 13, అద్భుతకథల సూచిక.  [రూ. 1-8-0

1. పతీధర్మము, 2. ధనము వచ్చినటులే పోవును, తల్లి చేసిన మేలు, 4. పైకము పంక్తియందు కులము వెంటయుండు, 5. పాత్రమెఱింగి బిచ్చము పెట్టుము, 6. గోత్రమెఱింగి కన్యకనిమ్ము, 7. ప్రేమగల భార్యయుం దెలివిలేని భర్తయు, 8. భర్తను సన్యసింపజేసిన భార్య, 9. భర్తనుజంపిన భార్య, 10. భార్యనుజంపిన భర్త, 11. నవనాగరికత, బాలాంబ చేసిన బహుసాహసము, 13. చిత్తమున గిలంగిన చిత్రాంగి లేక కంఠ్లగప్పెడి కాముకు.

మిత్రులారా! మన దేశమునందు ప్రతికుటుంబమునందును సోదరుల మూలముననో, జ్ఞాతుల మూలముననో, తల్లిదండ్రుల మూలముననో, పుత్రుల మూలముననో, పుత్రికల మూలముననో, అత్తమామల మూలముననో, అల్లుని మూలముననో, కోడలిమూలముననో, అవ్వమూలముననో, తాతమూలముననో, బంధువులమూలముననో, స్నేహితుల మూలముననో, నౌకరులమూలముననో, మఱి యితరుల మూలముననో, ఎట్టులో ఒకవిధమున మనస్తాపము లేర్పడి కలహములు క్రమక్రమముగా బెరిగి కోర్టులకెక్కుటయును, కొట్లుదెబ్బలు, హత్యలు మున్నగు నవమానకరములగు సంభవము లేర్పడుటయు నీకాలమున సర్వసాధారణమైయున్నది. అట్టి ఘోరములగు విపత్తులకు లోనైనకుటుంబము లీ "కుటుంబ వినోదకథలు" అను పుస్తకమునుగొని తమ కుటుంబములోనివారి కిచ్చినచో, వారిందలి నీతిబోధకములగు కథలను బఠించి సన్మార్గములనెఱింగి పైగనిన ఘోరవిపత్తులకు బాల్పడక దమజీవితమును నడపుకొన గలుగుదురనుటకు సందియములేదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సకలసర్వగుణ అదృష్టదీపిక 1 భాగం | 0-10-0 | మహామంత్రరహస్యము | 2- 8-0 | రామగురుబోధామృతసారతత్వ విచారము | 0-12-0 |
| ,, ,, 2-వ భాగం | 0-14-0 | అగస్త్య పంచపక్షుల శాస్త్రము | 1- 8-0 | | |
| పులిప్పాణి వైద్యరహస్యము | 1- 8-0 | పంచపాండవ అజ్ఞాతవాసము | 1- 8-0 | సత్యహరిశ్చంద్ర | 0-12-0 |
| వ్రణచికిత్స | 0- 8-0 | కాశీరామేశ్వర యాత్రాదర్పణము | 0-12-0 | సరస్వతి కళ్యాణపాటలు | 0- 8-0 |

# మిత్రద్రోహము.

ఇదివఱకిట్టి నవల వెలువడలేదు? ఇది అపరాధాన్వేషకనవల? తిన్నయింటికి వాసాలెంచు దుష్టునివలె నొకడు స్నేహితునిమూలమున బాగుపడి స్నేహితుడు చెల్లుబడిగల వాడుకాగా తనకౌభాగ్యము లభింపకపోయెగదాయని వగచి తాను ఒకతెనుచంపి ఆనేరము నితనిపై మోపుట మొదలగునవి చాలయద్భుతముగను శోకరసపూరితముగా నుండును. సిగరెట్టుమూలమున నిజము బయలుపడుట.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 8 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు రు. 0-6-0 మాత్రమే.

# లీలా లేక సురేంద్ర నగరమణి.

భారతీయులందఱును రాజ భక్తిగలవారనుట కరతలామలకమువంటిది. అట్టి రాజభక్తి యీగ్రంథమున ననేకచోటులఁ గథారూపంబునఁ జూపఁబడియున్నది. "తిన్నయింటి వాసాలెంచుట"యను వార్యోక్తి యీకథలో వచ్చు అంకిరెడ్డి వృత్తాంతమును జక్కఁగా వివరింపఁ బడియున్నది. తనకు మేలు చేసినవారికిఁ గీడుచేయ దలంపుగొని యందులకై యీయింటికి రెడ్డిపన్నినకుట్రలు చదువఁజదువ నింపై భయావహంబై యుండును. తనకు ముందు వెనఁకలు దెలియని లీలా మదనమంజరులకు యోగిన చేసిన మహోపకారము అంకిరెడ్డితల దన్నినట్లుండును. "రాజు నాడు వేధించిన దేవుడునిలిచి వేధించును" నీతిని దెలుపు వృత్తాంతముచదివి యెఱుంగఁదగినదేగాని నోటజెప్ప సాధ్యంబుగానిది. "బెదరినవానికి లోకమంతయు పిశాచమయ"మన్నట్లు దైవప్రీతిగా సహాయముచేయవచ్చిన ధరణిరాజును గడ్డిదొంగయని భావించి యవమానకర కార్యంబుల లీలాచేయుట కరుణాశోకరసంబుల కాస్పదంబు. సకలసౌభాగ్యంబుల కాస్పదంబైన దైవవనంబు చూచుటకై లీలా ధరణిరాజులు, మదనమంజరీ మనమోహనులు అంకిరెడ్డి దర్వీకరుఁడు చేసినప్రయత్నములు చదువంజదువ నానందప్రాయమై యుండును. బాలురకు మాతృపితృభక్తియు, స్త్రీలకు పతియందలి ప్రేమయు పురుషులకు రాజవిశ్వాసమును వర్ధిల్లును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 1 0 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# యశోధర.

రాజాంతఃపురమునకు వెనుకప్రక్కననుండు తోటలో నొక ముసలి యాడుదయు నొకపడుచు నొక పొదరింటఁ గూర్చునియున్నారు. వారుండు చోటికే రాజప్రియయు వచ్చుచున్నవారు, ముసలిది నిజముగా నాడుదికాదు. అడవేషముఁ దాల్చిన యొక ముసలిజోస్యుఁడు రాజునకు ప్రియుఁడు, అంతఃపురముననుండు వారియొద్దనే రాజమర్మంబుల నెఱింగి జోస్యము చెప్పుచుండెడివాడు, పలుదినములదొంగ యొకనాటికిఁజిక్కునని నేటికి వీఁడు రాజునొద్దఁజిక్కను. మిగులసారవంతము చదివినగాని యిందలిరుచి తెలియదు. చక్రవర్తికడను నొకసందేశముగొని యశోధరవచ్చుచుండ ధీరఖిలుఁడను నొకదొంగ ఆమెనెత్తికొనిపోబడెను. దీనిచదివినవారికే నన్నియుఁ జక్కఁగాఁదేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0-12-0.

ఆనందబోధిని చందాదారులకు 0-10-0 మాత్రమే.

# శ్రీ నానాజీవ వాదకట్టళై

శ్రీ నానాజీవ వాదకట్టళై అను శ్రీ నానాజీవ వాద ఏర్పాటు గ్రంథము శ్రీ శేషాద్రి శివులచే వ్రాయబడి శ్రీ చిన్మయానంద స్వాములవారిచే ఆంధ్రీకరింపబడి చిన్నసైజున ముద్రింపబడినవి. ఇందు ప్రకృతిరూపము, జీవుల నిరూపణములు, కర్మత్రయముల స్వభావములు, తత్వముల క్రియలవిధము మున్నగు విషయములయందు పొందుపరుపబడినవి. చిత్రపటములతో కూడిన ఈగ్రంథమును ఆధ్యాత్మిక చింతనముగల ప్రతియాంధ్రుడును చదువవలయును. వెల 8 అణాలు.

## మాయా రాక్షసుని జయించిన మనోరమ.

ఇందొక పడతి తనపతిని గానక యతనికట్టి విపత్తు మూడినదోయని యెంచి, పురుష వేషంబుధరించి వెదుకబోవుటయు, నానాదేశంబుల ప్రజలకుంగల కష్టంబుల నివర్తింపఁజేయుచు, నచటచట వివాహంబులాడుచు నాకన్నెలకుఁ దగుబుద్ధులంజెప్పి వారిని దనకు సహాయులుగా చేసికొనుచు దనమగని నుంచియుండిన రాక్షసునింజంపి తావివాహంబాడిన కన్యలఁ దనమగనికి పెండ్లిచేయుట మొదలగు మనోహరంబులగు కథలతోనిండి చెవులకింపయి చదువఁ బెంపయియున్నది. పురుషులేగాక స్త్రీలును దీనింకొని చదివిన భర్తలయెడ తమకుండవలసిన భయభక్తులు వలపులు మొదలగునవియెఱుంగనగును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

## సహోదర ప్రేమ

ఇది దొరతనమువారి వలన పాఠశాలలకు అంగీకరింపబడి యున్నది.

ఈ పైపేరునుగల క్రొత్తనవలవంటిదానిని దివఱకెన్నఁడును జదివియు వినియునుండరు ఇందొకడు తనతమ్ముని యాత్మహత్యనుండి తప్పింప నానేరంబు నన్నరయే చేసినటుల నిందమోపుట మిగుల పరితాపకరంబుగను నాశ్చర్య జనకంబుగా నుండును తల్లి యది సత్యమనినమ్మి పుత్రునిద్వేషించుట యధికపరితాపము నిచ్చును. తమ్ముడుచేసిన నేరంబును దానుజేసినటుల నొప్పుకొనుట కరుణాభరంబై యుండును. అదియుఁగాక యిందు, ఈకథయందు పితృమాతృభక్తి పుత్రవాత్సల్యము సోదరసౌహార్దము మొదలగు నీతులనుదెలుపుచు రసంబులకాకరమై చదువువారికి వినువారికి నింపును సొంపును గలిగించుచుండును, చదివి యానందించినవారికి దీనవలాయందలి స్వారస్యము తేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

## జగదేకరంభ.

జగదేకరంభయన నీమదియే జగదేకరంభ రంభయన దేహసౌందర్యముచే తెలుగంటివారిని మెప్పించు నది యని యనుకొనకుడు. ఈ పతివ్రతామతల్లి కథను జదివిచూడుడు, సౌందర్య మొకటియేగాక కులవిద్యాతారుణ్య సౌజన్య శ్రీబలదాన శౌర్యకరుణా శోభితయై లోకుల నెటుల మెప్పించినదికందురు. అశ్లీల వాక్యంబులచేనిండిన పుస్తకముల మీసోదరీమణులకును భార్యలకిచ్చి రోయుల మొగము ముదువఁజేసెదరు? ఇందు నెట్టి యశ్లీల భయములుండదు కథానాయకి పంచముఖ రాక్షసుని మాయోపాయము చేసి జంపుట చదువ జదువ మనోహరము. మనోరమ కథవలెనే యిందు నొకకథకు సాటిగాచెప్పు నుపకథలనేకముగలవు ప్రతికథయందును ఆనందముయాధసచుండును. చదువు వారలకేగాని ఇతరలకు పట్టిదము పట్టుపడనిదగుటచేత గ్రంథముకొని చదివి యానందపుడు.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

## అత్తల యార్భాటమున కోర్వని కోడండ్ర ప్రలాపము

ఈ పుస్తకమును నత్తలగువారలు ఆర్భాటంబులమాని తమకోడండ్రను కూతుండ్రవలె భావించి వారికి వలయునవి సమకూర్తురను తలంపుతో వెలియిడనుంకించితిమి. దీనియందు అత్తలైనవారలు తమకోడండ్రను రీతిని వేపుకొనితిందురో యాపతుద్ధ లన్నియు నెనిమిది గోడండ్ర సంవాదములో ముగింపడియున్నది. ఈ పుస్తకము మాత్రము కోరువారు వాటిధరతోటి అర్ధణాబిళ్ళ పంపవలయును. వెల అ.2.

# ఐరోపాఖండ యుద్ధ చరిత్రము.

గతించిన 8 సం॥ ఐరోపాఖండమున జరిగిన ఘోరయుద్ధమును గురించిన చరిత్రమంతయు నొకటి యువదలక ఆరంభము మొదలు ముగియునంత వఱకును గొప్పపుస్తకరూపముగ వ్రాసి యెన్నటికి పయోగించునటులఁ ప్రకటించియున్నాము. ఈ మహాసంగ్రామములకు కారణములు, గతించిన 100 యేండ్లనుండ బహువిధంబుల నేర్పడుచుండినవి. ఐరోపియా చరిత్రముల నుండియు, ఐరోపియా పత్త్రికలనుండియు నాకారణంబులగైకొని విస్తరించి వ్రాసి యుద్ధముచేయు విధాయకంబులను యుద్ధమునందు నడచుకొనఁదగిన ప్రవర్తనలను వివరించి "ఐరోపాఖండ యుద్ధచరిత్రము" అనుపేర వెలియిడియున్నాము ఐరోపా ఖండమునందలి రాజాంగవిషయంబుల సులభముగ నెఱింగికొనుటకు ఈ గ్రంథము పెద్దచరిత్రముగను, ముఖ్యాధారముగను పనికివచ్చునటుల తేటతెనుగున వ్రాయబడియున్నది. యుద్ధమున వాడుకొను ఆయుధములును, వాని నిర్మాణములును అనేక చిత్రపటములచేఁ జక్కగాఁ దెలియునటులఁ జూపబడియున్నది. చిత్రపటములనగా ఫోటోయెత్తి దానినుండి సిద్ధపఱుపఁబడిన ఆఫ్టోన్ పటములు. ఈ యుద్ధచరిత్రమునకనియే మేలైనవిగా దాదాపు 100 పటములు గలవు.

గ్లేజుకాగితములలో ముద్రించినది 1, 2 భాగములు రూ. 1-0-0. తపాలఖర్చులు వేరు.
ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# సహదేవశాస్త్రము.

వెల 2 అణాలు.

గొడ్లకు చికిత్సచేయు గ్రంథము. పద్యమునకు తాత్పర్యము.

ఈ గ్రంథమున ఇదివరకు పద్యములు మాత్రముండునది. అవి తప్పుల తడకలై చదువుట కసాధ్యమై కండ్లకు తెలియని అక్షరములతో ముద్రించి యుండెను. ఆతప్పులుగల పద్యములను చదివి ఒక అర్థమునకు మరొక అర్థము చేయునట్లుండెను. అట్టిలోపములను నివారించి పద్యములను చక్కగ సవరించి వాటికి తగిన అర్థములతో తాత్పర్యము వ్రాయబడియున్నది. వీటిని చదివి పశువులకుగల రోగములను గుర్తెరిగి రోగమునకు తగినట్లు ఔషధముల నివ్వవచ్చును. ఔషధములు తయారుచేయు విధముకూడ చక్కగా వ్రాయబడియున్నవి.

# హస్తరేఖాశాస్త్రము



విశదముగా తెలియగల 300 చిత్రములతోగూడి స్త్రీ, బాలురు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంథముచేత ఆయుస్సు, వివాహలాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము. సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేకవిషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంకను. విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గుసాధనంబులన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్పసాహసింతురనుట నెంతయు సందియంబులేదు. దీని వెల 2-0-0.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అహల్య | 1 | 0 | 0 | శ్రీకృష్ణమిశ్రీయ దశాభుక్తి నిర్ణయము | 1 | 8 | 0 |
| పంచపాండవుల వనవాసము | 0 | 8 | 0 | నవనీతారిష్టము | 0 | 8 | 0 |
| దాంపత్య రహస్యములు | 1 | 0 | 0 | సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి 2-వ భాగము | 2 | 0 | 0 |
| శ్రీరామ అశ్వమేధయాగము కాలికోబయిండు | 2 | 8 | 0 | సుజ్ఞానరత్నావళి | 0 | 8 | 0 |


"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

| | |
|---|---|
| జ్ఞానప్రదీపిక అను [illegible] ప్రశ్నలు. | 1-8-0 |
| [illegible] గ్లేసు కాలికో | 2-0-0 |
| పడకటింటి రహస్యాలు | 1-0-0 |
| ,, గ్లేసు. | 1-8-0 |
| ,, లండన్ రాయల్ ఎడిషన్ | 2-0-0 |
| సమ్మోహనశాస్త్రము అందు అదృష్టరాజము (ప్రాక్టికల్ మెస్మరిసమ్ అందు హిప్నాటిసమ్) గ్లేసు | 1-8-0 |
| ఇంగకు అభ్యాసపాచక్రము | 0-4-0 |
| శ్రీ సీతారామాంజనేయ సంవాదము | |
| టీకాతాత్పర్య విశేషార్థ సహితము | 3-3-9 |
| ,, కాలికో | 3-0-0 |
| ,, గ్లేసు కాలికో | 8-8-0 |
| రసయోగ రత్నాకరము, తాత్పర్య సహితం | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| ,, గ్లేసు కాలికోబయిండు | 1-4-0 |
| వైద్యవిధానము గ్లేసు | 0-8-0 |
| ,, కాలికో బైయిండు | 0-12-0 |
| షడృతు పాక రత్నావళి గ్లేసు | 0-6-0 |
| సుశ్రుత శారీరస్థానము పటములతో చిన్న సైజు గ్లేసు కాలికోబయిండు | 2-8-0 |
| నాడీ నిదానము | 0-3-0 |
| అనుపమానమంజరి గ్లేసు | 0-8-0 |
| సర్పశాస్త్రము గ్లేసు | 0-8-0 |
| బృహజ్జాతకము క్రొత్త కూర్పు | 1-8-0 |
| ,, గ్లేసు చక్కని కాలికో బయిండు | 2-0-0 |
| సుశీల మైనావతి అను పతివ్రతా శిరోమణి యొక్క కథ. | 0-8-0 |
| శ్రీబాలవైద్యసుధాబ్ధి | 2-8-0 |
| పుట్టుమచ్చలఫలము | 0-2-0 |
| కాలగుణాదర్శనము అను శ్రీతిరుపతి వేంకటేశ్వర శతకము | 0-2-0 |
| కన్యకాంబా తారావళి ఇందు భక్తిరసమైన పద్యములు గలవు. | 0-2-0 |
| ఆంగ్లేయ ఔషధయోగములు | 0-12-0 |
| మనోవశ్యతత్త్వశాస్త్రము (హిప్నాటిసమ్) | 0-5-0 |
| శివస్తోత్రామృతము | 0-4-0 |
| వికటకథా నీతి ప్రహసనము | 0-6-0 |

| | |
|---|---|
| కపట వేశ్యానాటకము-యక్షగానము | 0-10-0 |
| బాణాసుర యుద్ధము, పదము | 0-12-0 |
| జగత్ప్రసిద్ధమగు కల్కిపురాణము | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| అష్టోత్తరశత సహస్రనామకదంబము | 1-0-0 |
| తెనాలి రామలింగని వినోద కథలు | 0-4-0 |
| వేనేవొంగను 170 పేజీలు గ్లేసు | 0-8-0 |
| శమంతసేన | 0-4-0 |
| మరకతవల్లి, నవల చిన్నసైజు గ్లేసు | 0-10-0 |
| ,, కాలికోబయిండు | 0-14-0 |
| స్త్రీపురుష ప్రేమ రహస్యములు | 1-0-0 |
| భజనకీర్తనలు | 0-6-0 |
| గృహస్థాశ్రమ రహస్యములు | 1-8-0 |
| నాగడి కూతురు | 0-2-0 |
| రామాబాయి (బొంబాయిలో జరిగినకథ) | 0-6-0 |
| భట్టి విక్రమాదిత్యుని కథ | 2-0-0 |
| శ్రీభక్త విజయము | 0-8-0 |
| వినోద కథా కల్పవల్లి గ్లేసు కాలికో | 4-0-0 |
| సకల సర్వగుణ అదృష్ట దీపిక | 0-8-0 |
| పెద్దచ్చు వేమన పద్యములు | 2-0-0 |
| ,, గ్లేసు | 2-8-0 |
| సిద్ధమూలికా రహస్యము | 1-0-0 |
| నాబండ బ్రతుకు | 0-2-0 |
| మజిలీ కథలు | 1-0-0 |
| మొగముండ | 0-2-0 |
| హస్తశాస్త్రము 300 చిత్రములతో | 2-0-0 |
| పులిప్పాణి వయిద్య రహస్యము | 1-8-0 |
| శుష్కవేదాంతతమో భాస్కరము | 1-4-0 |
| మరణవేదన | 0-3-0 |
| మంత్రసాని శాస్త్రము | 1-0-0 |
| జన్మశాసనము సంతాన నిరోధము | 2-0-0 |
| చోర శోధకుడు (నవల) | 1-4-0 |
| సువర్ణకేసరి కృష్ణసేన (నవల) | 1-0-0 |
| ప్రియ దర్శిని (నవల) | 1-4-0 |
| రత్నాబాయి ,, | 0-8-0 |
| కలియుగ దర్పణము (నాటకము) | 1-0-0 |
| మనోరమా విజయము ,, | 1-0-0 |
| ఆంధ్రవిజయము ,, | 1-0-0 |

# అమృతసంజీవి లేహ్యము అయఃకాంత భస్మము.

అనేకులు భుజించి వారివారి మేహరోగములను పోగొట్టుకొని దేహదారుఢ్యముగలిగి ప్రవర్తించునది.



హిందూదేశమునందు నానా రోగములచే దుఃఖించుచు అధైర్యము చెందిన మనుజుల యొక్క వ్యాధులను నివర్తిచేసి ఆరోగ్యమును కలుగజేయుటకై యీ లేహ్య భస్మములను అనేక ద్రవ్య కర్చులతో తయారుచేసి బీదలు మొదలు ఘనవంతులు సహితము భుజించుటకు మా విలువగల అవుషధములను స్వల్పక్రయమునకు విక్రయించుచున్నాము. యీ లేహ్యభస్మములు స్వర్ణరజిత నవరత్న భస్మంబులచేతను, మకరధ్వజ శతస్ఫుట అభ్రక సింధూరములచేతను, అపూర్వ మూలికల చూర్ణంబులచేతను, కస్తూరిమిళితంబులగు పాదులచేతను చేయబడిన సిద్ధౌవుషధము. యీ ఔషధమును సేవించి ఆరోగ్యవంతులగుదురని దేవుని సదా ప్రార్థించుచున్నాము మా లేహ్యభస్మములు సంజీవివంటివి. ఈదివ్యౌషధము వృద్ధ కౌమారదశలయందు ఇంద్రియ నష్టముగలిగినను, ఇంద్రియము పలచనబడినను, దీనిని ఒకమండలము అనగా 48 రోజులు సేవించినచో ఆశ్చర్యము కలుగునట్లుగా శుక్లమును వృద్ధిపరచి యౌవనవంతులుగజేసి సకలసుఖముల ననుభవింప తగినశక్తి నిచ్చును, ఈలేహ్యభస్మములు లోహము, కాంతము, రాతినారభస్మము, అయస్సింధూరము, వంగభస్మం, కుంకుమపువ్వు, గోరోజనం, పచ్చకర్పూరం, బంగారు, అంబరు, బాదముపప్పు, ప్రత్తిపప్పు, సారపప్పు, పిస్తాపప్పు, అక్రోట్ పప్పు, శీల్‌గూజపప్పు, దోసవిత్తులు గుమ్మడివిత్తులు, నీరుగొబ్బివిత్తులు, ముల్లంగివిత్తులు, ఉత్తరేణివిత్తులు, పిల్లడుగువిత్తులు, సాలామిస్రి, సఫేత్ మిస్రి, భోజతాళ్ మిస్రి, సురంజాన్, ఆవునెయ్యి, కొండతేనె, ఆవుపాలు మొదలగునవి అన్నియును వేరి శాస్త్రప్రకారము స్త్రీలు, పురుషులు సేవించుటకు వీలగునట్లు తయారుచేసి మిక్కిలి స్వల్పధరకు విక్రయించుచున్నాము. ఈ దివ్యౌషధమును 48 రోజులు సేవించునెడల యౌవనమునందు కేవల స్త్రీలోలురై యుండుటచేతను, దేహపటుత్వము సత్తువలేనివారై జీర్ణశక్తిలేక బలముడిగి జ్ఞాపకశక్తిలేక సంభోగవాంఛ బొత్తిగా లేనివారల దుఃఖమును పోగొట్టి శుక్లమును వృద్ధిపరచి యౌవనవంతులుగ చేయుటయందు ప్రసిద్ధికెక్కినది.

ఈ ఔషధము నపుంసకత్వము, త్వరిత స్ఖలనము, స్వప్నస్ఖలనము, లింగముయొక్క అశక్తతనుపోగొట్టి నరములకు బలమిచ్చును, దేహమునకు తేజస్సు కలిగించును, ఈ లేహ్యభస్మములు ఉష్ణవాయువు, పార్శ్వవాయువు, శైత్యమైకం, నోటనీరూరుట, బసరుబడుట, తలత్రిప్పట రొమ్మునొప్పి, కాళ్లుచేతులుపోట్లు, మేహకాక, మేహతెలుపు, దగ్గు, ముఖవాతము, బహుమూత్రం కామిల, కాళ్లుచేతులు అశక్తి మొదలైనవి నివర్తించి ధాతువునుగట్టిపరచి సౌఖ్యమును కలుగ చేయును. ఈ ఔషధమును వ్యాధిగల వారే సేవింప వలెనని లేదు, మంచి సౌఖ్యముగలవారు కూడ సేవింపవచ్చును. వీటిచే సంపూర్ణధాతు వృద్ధికలిగి సంభోగ సుఖములను అనుభవించుట యందు చెప్పనలవికాని ఆనందమును పొందించును.

ఈ ఔషధము శుక్లస్రావము, సోమరితనం, మందబుద్ధి, అశక్తి, చిరకాలముగనుండు క్లేశ, నొప్పులు, సుఖసంకటములు నివర్తియై శరీరమునకు బలమును, ఆరోగ్యమును, దీర్ఘాలోచన ఇంద్రియ పుష్టి, చాకచక్యము, ముఖవర్చస్సు కలిగించును.

ఈ కాలమునందు పురుషులు స్త్రీలు యౌవనకాలములో మితిమీరిన ప్రపంచసుఖములలో మునిగి వ్యాధులవల్ల అనేకమంది సంతానహీనులగుచున్నారు. అట్టివారలు మా లేహ్యభస్మములను సేవించిన చీమువంటి స్రవమునుబట్టి సమస్తమైన అంటువ్యాధులనుఖండించి సంతానమునువడసి సంతోషించుచుందురు.

48 రోజులు 1-మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంతభస్మము.
వి. పి. చార్జితో సహా వెల 4-0-0

24 రోజులు ½ మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంత భస్మము
వి. పి. చార్జితో సహా వెల 2-?-0

విలాసము.—లేహ్యం డిపో, నెం. 44, నంబుదైయార్ వీధి, సౌకారుపేట, మదరాసు.

**Regd. No. M 2590.**

టెలిగ్రాఫ్ అడ్రస్. "ఆనందబోధిని" మదరాసు. | టెలిఫోను నెంబరు. 3005 | పోస్టుబాక్సు నెంబరు. 167

కార్యాలయము :—లాయర్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.

# ఆనందబోధిని

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక

ఆనందబోధిని మాసపత్రిక ప్రతి మాసారంభమునను సరిగ వెలువడు చుండును.

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయాప్రాంతము లందుండు వారు సం॥ చందా రు 1-4-0 చెల్లించ వలయును.

**ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటిసంచిక లన్నియుకూడ పంప బడును. అట్టి సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.**

---

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందా ధనమును చందా దారులు మనియార్డరు మూలమున పంపుటవలన అనవసరనష్టము కాకుండును. వీ. పీ. మూలమున పత్రిక పంపుమను నెడల నాలుగు అణాలు అదనపునష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము . విలాసము మార్చు చందాదారులు ముందునెల 25 వ తేదీలోపుగ మాకార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీ లోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననే గాని విడిసంచికలు బడయలేరు.

### వ్యాస కర్తలు

వ్యాసములను పంపువారు పేజీకి ఒక ప్రక్కనే విడి యక్షరముల వ్రాయవలయును. వ్యాసములు క్లుప్తముగ నుండి పది పావుటావులకు మించకూడదు. దూషణ, నిందాపూర్వకమగు వ్యాసములు ప్రకటింపబడవు. కార్యాలయమునకు పంపబడిన వ్యాసములు తిరిగి పంపబడవుగాన వ్యాసకర్తలు వ్యాసముల నంపుముందు నకళ్లనుంచుకొనవలెను. ఇందువచ్చు కథలు వ్యాసములు మున్నగువాటిలోన వచ్చు నామములు అంశములు కేవలము కల్పితమైయుండి యెవ్వరినిగాని యుద్దేశించివ్రాయబడి యుండవు.

### ప్రకటన చార్జీలు

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ మాస, వార పత్రికలు పదునైదు వత్సరములనుండి సకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందా దారులను గలిగియున్నవి. అట్టులే ప్రతి ఆంధ్రగృహము నలంకరింప జేయవలయునను తలంపుతో యీ పత్రిక చందా బహుస్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్ర మహాజనులూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభమునందగలరు. ఒక నెలకు ప్రకటనలకు యీ దిగువ రీతి చార్జీ చేయబడును.

1 పేజీకి—రు. 20-0-0 ½ పేజీకి—రు. 12-0-0 ¼ పేజీకి—రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

"ఆనందబోధిని" కార్యాలయము,

పోస్టుబాక్సు నెం. 167, మద్రాసు.

---

PRINTED & PUBLISHED BY N. MUNISAWMI MUDALIAR,
AT THE "ANANDA BODHINI" POWER PRESS,
NO. 6, LAWYER CHINNATHAMBI MUDALI STREET, SOWCARPET, MADRAS.